



కేసీఆర్ దేవరకొండ పర్యటన రద్దు

PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd




మోడీ చివరికి ఆదిత్యానాథ్‌నూ వదలడు: కేజ్రీవాల్

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 134 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- ఆదివారం 12 మే 2024



# 25 ఏళ్లలో మెదక్ అభివృద్ధి సున్నా..

- ఈ ఘనత బీజేపీ, బీఆర్ఎస్‌దే
- అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ కు పట్టం కట్టండి
- బీజేపీది విభజించు, పాలించు సిద్ధాంతం
- ముస్లింలు, హిందువులు తన్నుకునేలా కమలం వ్యూహం
- అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించిన రేవంత్
- చివరి రోజున పటాన్ చెరులో ముఖ్యమంత్రి రోడ్ షో

**హైదరాబాద్,మే 11 (పీసీడబ్ల్యూ న్యూస్):** 25 ఏళ్లుగా మెదక్ స్థానాంలో బీఆర్ఎస్ లేదా బీజేపీ ఎంపీలే ఉన్నారని, కానీ ఈ రెండు పార్టీలు ఈ ప్రాంతానికి అన్యాయం చేశాయని ధ్వజమెత్తారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెదక్ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా పటాన్ చెరులో నిర్వహించిన కార్నర్ షోలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ పటాన్‌చెరు మినీ ఇండియా లాంటిదని దేశంలోని అన్ని ప్రాంతాల వారు ఇక్కడ ప్రశాంతంగా నివసిస్తున్నారన్నారు.. ఈ ప్రాంతంలో మౌళిక సదుపాయాలు సక్రమంగా లేవని ఈ ప్రాంతానికి గోదావరి జలాలు రావాలన్నా, మెట్రో రైలు రావాలన్నా, మాదిగల వర్గీకరణ కేసు గెలవాలన్నా, ముదిరాజులను బీసీ–డీ గ్రూప్ నుంచి బీసీ–ఏ గ్రూప్ లోకి మారాలన్నా ఇక్కడ నీలం మధు గెలిపించాలని కోరారు.

### విభజించు.. పాలించు.. ఇదే బీజేపీ విధానం

మతాలు, భాషలు, ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టి మనుషులు కత్తులతో పొడుచుకునేలా బీజేపీ కుట్రలు చేస్తోందని, హిందూ ముస్లింలు పొడుచుకుని రక్తం పారుతుంటే అందులో నుంచి ఆ పార్టీ సీట్లు గెలుచుకోవాలని ప్రయత్నిస్తోందని ఆరోపించారు. గతంలో అభివృద్ధి, సంక్షేమం ప్రాతిపదికను ఎన్నికలు జరిగేవని, కానీ తొలిసారి ఇప్పుడు రాజ్యాంగాన్ని మార్చుతాం, రిజర్వేషన్లు తొలగిస్తామంటున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు రేవంత్ రెడ్డి.

### రోజు కొట్టుకుంటే పెట్టుబడులు ఎలా వస్తాయి..

వివరాలు 2లో

# కాంగ్రెస్ చెప్పేవన్నీ అబద్ధాలే...

## కాంగ్రెస్ బోనస్ బోగస్ అయ్యింది: కెసిఆర్
## రేవంత్ వ్యాఖ్యాలతోనే తెలంగాణకు నష్టం: కెసిఆర్



**హైదరాబాద్,మే 11 (పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ఆర్థిక పరిస్థితిపై కాంగ్రెస్ అవాస్తవాలు చెబుతోందని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు. రాష్ట్రం దివాలా తీసిందని ఏ ముఖ్యమంత్రి కూడా చెప్పరన్నారు. శనివారం ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చిల్లర రాజకీయాల కోసం అమూల్యమైన సమయాన్ని వృథా చేసిందని విమర్శించారు. నాలుగైదు నెలల కాలంలోనే ప్రజలు కాంగ్రెస్ పార్టీపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నారన్నారు. రాష్ట్రాభివృద్ధిపై కాంగ్రెస్ తక్కువ దృష్టి పెట్టిందన్నారు. ప్రత్యేక రాష్ట్రం వచ్చిన కొత్తలో కరెంట్ కోతలు బాగా ఉండేవన్నారు. కానీ తమ ప్రభుత్వం వచ్చిన 4 నెలల్లో విద్యుత్ కోతలను పరిష్కరించామన్నారు.కాంగ్రెస్ సరూర్‌నగర్ సభకు కనీసం 3 వేలమంది ప్రజలు కూడా హాజరు కాలేదన్నారు. కాంగ్రెస్ సభల్లో ఖాళీ కుర్చీలు

వివరాలు 2లో

## రేవంత్ రెడ్డి అత్యంత ప్రమాదకారి: కిషన్ రెడ్డి



**హైదరాబాద్,మే 11 (పీసీడబ్ల్యూ న్యూస్):** అధికారం కోసం సీఎం రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎంతకైనా తెగిస్తారని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి విమర్శించారు. కేసీఆర్ మాదిరిగానే రేవంత్ రెడ్డి ప్రమాదకారి అని హెచ్చరించారు. హైదరాబాద్‌లో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అబద్ధాలు ఆడటంలో వీరిద్దరూ ఆరితేరారన్నారు. కాంగ్రెస్ పార్టీ అబద్ధాలను ఇంటిపేరుగా మార్చుకుందని విమర్శించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో ఉచిత బస్సు ప్రయాణం తప్ప ఏదీ అమలు కాలేదన్నారు. తన 100 రోజుల పాలన రెఫరెండమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారని కానీ దేనిపైనో చెప్పాలన్నారు. కాంగ్రెస్ అవినీతి పైనా? ఆర్ ఆర్ ట్యాక్స్ పైనా? లేక ఆరు గ్యారెంటీల అమలుపై రెఫరెండమా? చెప్పాలని నిలదీశారు. దేశభక్తి, ధర్మబద్ధ పాలనకు ప్రజలు అండగా ఉండాలని ఆయన కోరారు. అబద్ధాలతో కాంగ్రెస్ ఏడు దశాబ్దాలుగా రాజకీయం చేస్తోందని విమర్శించారు. భద్రతా బలగాలపై కాంగ్రెస్ పార్టీకి ఏనాడూ నమ్మకం లేదన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నన్ని రోజులు ఆ పార్టీ చేతకానితనం, అసమర్థత కారణంగా పాకిస్థాన్ దౌర్జన్యాలకు అడ్డుకట్ట వేయలేకపోయామన్నారు. కానీ మోదీ హయాంలో భారత్ బలపడిందన్నారు.

## 160 కేంద్ర బలగాలు, 60వేల మంది పోలీసులతో బందోబస్తు: సిఇఓ

**హైదరాబాద్,మే 11 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఎన్నికల బందోబస్తు కోసం రాష్ట్రానికి 160 కేంద్ర బలగాలు వచ్చాయని సీఈవో వికాస్ రాజ్ తెలిపారు. 60 వేల మంది రాష్ట్ర పోలీసులు విధుల్లో ఉన్నారన్నారు. 87 వేలకుపైగా బ్యాలెట్ యూనిట్లను వినియోగిస్తున్నామని చెప్పారు.శనివారం మీడియాతో మాట్లాడిన వికాస్ రాజ్ .. సాయంత్రం 5 గంటలకు ఎన్నికల ప్రచారం ముగుస్తుంది. ఆ తరువాత నియోజకవర్గాల్లో నాన్ లోకల్స్ ఉండొద్దని చెప్పారు. రేపు, ఎల్లుండి మీడియాలో ప్రకటనలో ఇవ్వాలంటే పర్మిషన్ తప్పనిసరి చెప్పారు. ఈ రెండు రోజులు నిఘా మరింత ఉంటుందని వెల్లడించారు. తనిఖీల్లో ఇప్పటివరకు 320 కోట్లు సీజ్ చేశామని వెల్లడించారు. ఎన్నికల విధుల్లో 90 వేల మంది ఉద్యోగులు పాల్గొంటారని సీఈవో వికాస్ రాజ్ తెలిపారు. మే 13న వేతనంతో కూడిన సెలవు ప్రకటిస్తున్నామని వికాస్ రాజ్ తెలిపారు.




## మోడీకి 75 ఏళ్లు వచ్చినా ఆయనే పిఎంగా ఉంటారు: అమిత్ షా



**హైదరాబాద్,మే 11 (పీసీడబ్ల్యూ న్యూస్):** త్వరలో ప్రధాని నరేంద్ర మోడీకి 75 ఏళ్లు వస్తాయని, ఆయన స్థానంలో తర్వాతి ప్రధాని ఎవరంటూ ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ లేవనెత్తిన ప్రశ్న ఇప్పుడు చర్చనీయాంశంగా తయారయింది. దీనికి కేంద్ర మంత్రి అమిత్ షా శనివారం స్పష్టీకరణ ఇచ్చారు. “మోడీజీకి 75 ఏళ్లు వచ్చినా ఆయనను మార్చే ప్రసక్తే లేదు. దీనిని నేను స్పష్టం చేస్తున్నాను” అని అమిత్ షా హైదరాబాద్ లో ఓ ప్రెస్ కాన్ఫరెన్స్ లో స్పష్టం చేశారు.

## కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే..

### - చెన్నూరు సభలో కేటీఆర్

**చెన్నూర్,మే 11 (పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రజలకు ఇచ్చిన హామీలు ఎగ్గొట్టడంలో బీజేపీ, కాంగ్రెస్ లది ఒకే బాట అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు మధ్యాహ్నం మంచిర్యాల జిల్లా చెన్నూరు కేంద్రంలోని ఉన్నత పాఠశాల మైదానంలో బీఆర్ఎస్ పార్టీ అధ్వర్యంలో నిర్వహించిన సభకు కేటీఆర్ మఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కాంగ్రెస్ ఆరు నెలల పాలనలో ఆరు గ్యారెంటీల అమలుకు నోచుకోలేదనీ ప్రజలు కాంగ్రెస్ పాలనను వ్యతిరేకిస్తున్నారని ఆరోపించారు.దేశంలో బీజేపీ రాముని పేరు చెప్పుకొని తిరిగి అధికారం చేజిక్కించుకునే ప్రయ త్నాలు చేస్తు న్నారని, దేశ సంపదను అంబానీ, ఆదానీ లకు పంచుతూ ప్రజల ను పక్కదోవ పట్టిస్తున్నారని, వారి మాటలను నమ్మి మళ్ళీ మోస పోవద్దని కోరారు. రాష్ట్రంలో రైతులకు సాగునీరు అందిం చేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేసిందని, ఉచిత విద్యుత్ అందించి రైతులను అదుకున్న ఘనత కేసీఆర్ దేనని, రెండు రోజుల్లో జరిగే ఎన్నికల్లో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

### కార్యకర్త ఇంట్లో కేటీఆర్ భోజనం

చెన్నూర్ ప్రభన్యూస్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ చెన్నూరు పర్యటనలో ఉన్నారు. నియోజకవర్గ కేంద్రంలో జరిగిన ప్రచారసభ అనంతరం ప్రశాంత్ అనే సోషల్ మీడియా వారియర్ ఇంట్లో ఏర్పాటు చేసిన విందులో ఆయన కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేశారు.



## ప్రజల మధ్య చిచ్చుపెట్టి లబ్ధి పొందాలని బిజెపి ప్రయత్నం: ప్రియాంక



**హైదరాబాద్,మే 11 (పీసీడబ్ల్యూ న్యూస్):** దేశ ప్రజల మధ్య చిచ్చుపెట్టి లబ్ధి పొందాలని బిజెపి ప్రయత్నిస్తుందని ప్రియాంకగాంధీ అన్నారు. గడిచిన పదేళ్లలో మోదీ సర్కార్ బడా వ్యాపారుల కోసం మాత్రమే పనిచేసిందన్నారు. పేదలు, బడుగు, బలహీన వర్గాల కోసం మోదీ ప్రభుత్వం ఏనాడు పనిచేయలేదని విమర్శించారు.మోదీ తన మిత్రులకోసం రూ.16 లక్షల కోట్ల రుణాలు మాఫీ చేశారని.. పేదలకు మాత్రం మోదీ సర్కార్ చేసిందేమీ లేదన్నారు. వాస్తవాలు తెలియకుండా మీడియాను మేనేజ్ చేస్తున్నారని ఫైరయ్యారు. గత ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు ప్రజా ప్రభుత్వాన్ని ఎన్నుకున్నారని ప్రియాంకగాంధీ అన్నారు.బీజేపీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని రద్దు చేయాలని చూస్తుందని.. బిజెపి కుట్రను అడ్డుకోవాలంటే కాంగ్రెస్‌ను గెలిపించాలని ప్రియాంక గాంధీ చెప్పారు.

## సర్జికల్స్ స్ట్రైక్స్ ఎలా నమ్మాలి అని రేవంత్ ప్రశ్నిస్తున్నారు: బండి



**హైదరాబాద్,మే 11 (పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాడానని కరీంనగర్ బిజెపి ఎంపి అభ్యర్థి బండి సంజయ్ కుమార్ తెలిపారు. కరీంనగర్ లో నిరుద్యోగుల సమస్యలపై పోరాటం చేశానని, రైతులకు ఇబ్బందులు వస్తే అండగా నిలబడ్డానని వివరించారు. కరీంనగర్ లో జరిగిన ర్యాలీలో బండి ప్రసంగించారు. కేంద్ర నిధులు తీసుకవచ్చి అభవృద్ధి పనులు చేపట్టాలని, కరీంనగర్ అభివృద్ధి చెందాలంటే బిజెపిని గెలిపించాలని బండి సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు. కేంద్రంలో మరోసారి నరేంద్ర మోడీని గెలిపించాలని, దేశ ప్రమాదకర పరిస్థితుల్లో చిక్కుకోకుండా ప్రజలు చూడాలని, ప్రజల ఓటు రామబాణంగా మారి ఢిల్లీకి వెళ్లాలని, సర్జికల్ స్ట్రైక్స్‌ను ఎలా నమ్మాలని రేవంత్ ను ప్రశ్నిస్తున్నారని, రేవంత్‌ను సరిహద్దులకు తీసుకెళ్తే జవాన్లే చెబుతారని, జవాన్ల త్యాగాలను అబాసుపాలు చేస్తున్నారని బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు.

## గోవా నుంచి తెలంగాణకు భారీగా లిక్కర్ దిగుమతి

**హైదరాబాద్,మే 11 (పీసీడబ్ల్యూ న్యూస్):** పార్లమెంటు ఎన్నికలు జరుగుతున్న వేల ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు ఏకంగా గోవా నుంచి లిక్కర్‌ను తెలంగాణకు తరలించే క్రమంలో పోలీసులు పట్టుకున్నారు. అక్రమంగా తరలిస్తున్న నాన్ డ్యూటి పెయిడ్ మద్యాన్ని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పట్టుకున్నారు. వాహనాల తనిఖీల్లో భాగంగా రూ. 2.07 కోట్లు విలువ చేసే లిక్కర్‌ను సీజ్ చేశారు. జాతీయ రహదారి 44 మహబూబ్‌నగర్ జిల్లా బాలనగర్ ఎక్స్ రోడ్ వద్ద వాహనాలు తనిఖీలు చేస్తుండగా అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని పట్టుకున్నారు. అడ్డాకులకు చెందిన ఎస్‌ఐసి శ్రీనివాస్ ఇచ్చిన పక్కా సమాచారం మేరకు డీసిఎంలో తరలిస్తున్న మద్యాన్ని పట్టుకున్నామని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాసన్ రెడ్డి ఆదేశాల మేరకు సీజ్ చేశామని పోలీసులు మీడియాకు వెల్లడించారు. జడ్చర్ల ఎక్సైజ్ సిఐ , బాలానగర్ ఎస్‌ఐ , సిబ్బందితో కలిసి అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని పట్టుకున్నారని పేర్కొన్నారు. గోవాకు చెందిన జి. జాకప్‌తో పాటు హెల్పర్‌ను అదుపులో తీసుకుని పోలీసులు విచారిస్తున్నారు. మొత్తం 48బాక్సుల్లో 17,280లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నారు. ఇందులో రాయల్ బ్లూ, రాయల్ క్వీన్ మద్యం ఉందని అసిస్టెంట్ కమీషనర్ ఆర్ . కిషన్, అసిస్టెంట్ సూపరింటెండెంట్ జీవన్ కిరణ్ తెలిపారు.



# 25 ఏళ్లలో మెదక్ అభివృద్ధి సున్నా..

(మొదటి పేజీ తరువాయి)

శాంతిభద్రతలు ఉంటేనే పెట్టుబడలు వస్తాయని, యువకులకు ఉద్యోగ, ఉపాధి కల్పన జరుగుతుందన్నారు రేవంత్. అలాకాకుండా రోజూ కొట్లాడుకుని చస్తుంటే ఎవరైనా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తారా? ప్రాజెక్టులు వస్తాయా? మన ప్రాంతం అభివృద్ధి చెందుతుందా? అని ప్రశ్నించారు.ఈ రాష్ట్రానికి నిన్నా మొన్న ప్రధాని నరేంద్ర మోడీ, అమిత్ షా వచ్చారని, కేంద్రంలో పెద్దలుగా ఉన్న వారు రాష్ట్రానికి వస్తే ఏదైనా తెస్తారేమో అనుకున్నామని, అలా ఏమీ జరగలేదన్నారు. ఈ ప్రాంతానికి మెట్రో రైలుతో పాటు పెండింగ్ ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వకపోగా ఇక్కడి ఓట్లు కొల్లగొట్టాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. బీజేపీ అధికారంలోకి వచ్చిందంటే అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని సమూలంగా మార్చుతారని. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇచ్చిన రిజర్వేషన్లు రద్దు చేస్తారన్నారు.ప్రస్తుతం తెలంగాణలో పేదల ప్రభుత్వం నడుస్తోందని, తాను కేవలం రబ్బరు స్టాంపును మాత్రమేనని రేవంత్ చెప్పుకున్నారు. ముఖ్యమంత్రి కార్యాలయంలో అంతా జగ్గారెడ్డిదే పెత్తనమని నవ్వుతూ అన్నారు. ఈ ప్రాంతానికి కాంగ్రెస్ ఎన్నో సంస్థలను తీసుకువచ్చిందని,. అందుకే కాంగ్రెస్ కు అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. నీలం మధు, కాటా శ్రీనివాస్ గౌడ్ రామలక్ష్మణుల్లా కలిసి పని చేస్తే మీ రాజకీయ భవిష్యత్ ను తాము చూసుకుంటానని హామీ ఇచ్చారు.

### పటాన్ చెరును అభివృద్ధి చేస్తా...: నీలం మధు

రేవంత్ రెడ్డి బడుగు, బలహీన వర్గాల పక్షపాతి అని, ఈ తాను స్థానికంగా పుట్టి పెరిగిన వ్యక్తిని. తన తల్లిదండ్రులు లేకపోయినా మీరే నాకు తల్లిదండ్రులు అని తనను ఆదరించి గెలిపించాలని మెదక్ కాంగ్రెస్ నీలం మధు అన్నారు. కాంగ్రెస్ పార్టీ సమానత్వం కోసం పని చేసే పార్టీ అయితే బీజేపీ మతం పేరుతో, బీఆర్ఎస్ ప్రాంతీయ వాదం పేరుతో ఓట్లు అడుగుతోందని విమర్శించారు. కేంద్రంలో ఇండియా కూటమి అధికారంలోకి రాబోతున్నదని ధీమా వ్యక్తం చేసిన నీలం మధు.. ఇక్కడ తనను ఎంపీగా గెలిపిస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో రాష్ట్రం నుంచి కేంద్రంలోని ఇండియా తరపు కేంద్రం నిధులతో పటాన్ చెరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానన్నారు.

# కాంగ్రెస్ చెప్పేవన్నీ అబద్దాలే...

(మొదటి పేజీ తరువాయి)

దర్శనమిస్తున్నాయన్నారు. కాంగ్రెస్ పాలనలో కరెంట్ కోతలు తప్పడం లేదన్నారు. విద్యుత్ కోతలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. హైదరాబాద్‌ను తాము పవర్ ఐలాండ్‌గా మార్చామన్నారు. కాంగ్రెస్ పాలనలో పరిశ్రమలు అన్నీ తరలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ పక్కకు జరగగానే కరెంట్ కష్టాలు ఎందుకు ప్రారంభమయ్యాయని ప్రశ్నించారు. కష్టపడి బతికే కార్మికులకు ఉపాధి లేకుండా పోయిందన్నారు.పంద్రాగస్ట్ లోగా రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారని కానీ ఏ సంవత్సరం ఆగస్టో చెప్పాలని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ చేసిన తప్పులే లోక్ సభ ఎన్నికల్లో ఆ పార్టీని కాటేస్తాయన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఉన్నంత జోష్ కాంగ్రెస్ నేతల్లో ఇప్పుడు లేదన్నారు. చేనేత కార్మికులను ఆదుకోవడానికి బతుకమ్మ చీరల ఆర్డర్ ఇచ్చామన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక వారి బకాయిలు కూడా చెల్లించడం లేదన్నారు. తాను చేనేత కార్మికుల కోసం ఏదో వ్యంగ్యంగా మాట్లాడితే తన గొంతును 48 గంటలు బంద్ చేశారన్నారు. బీఆర్ఎస్ హయాంలో కరెంట్ పోతే వార్త అన్నట్లుగా ఉండేదన్నారు. వరికి బోనస్ మొత్తాన్ని ఇవ్వడం లేదన్నారు.కాంగ్రెస్ అధికారం చేపట్టిన నాలుగైదు నెలల్లోనే రాష్ట్రం రూపు రేఖలను మార్చేశారని అన్నారు. ఇప్పుడు ప్రజల ఆలోచన మారిందన్నారు. గతేడాది అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ లో కనిపించిన జోష్.. ఇప్పుడు కనిపించడం లేదని జోస్యం చెప్పారు. ప్రభుత్వం భేషజాలకు వెళ్లి చాలా నష్టపోయిందన్నారు.వైఎస్సార్ హయాంలో అమలు చేసిన ఆరోగ్యశ్రీని, ఫీజు రీ ఎంబర్స్ మెంట్ ను.. తామూ కొనసాగించామని చెప్పారు. రాష్ట్రంలో ఇప్పుడు కరెంట్ కోతలు పెరిగాయని, నీటి కొరత ఏర్పడిందని ఇదంతా కాంగ్రెస్ ప్రభుత్వం చేతగానితనంగా అభివర్ణించారు. గత తొమ్మిదేళ్లలో లేని కరెంట్ కోతలు, నీటి ఎద్దడి ఇప్పుడు ఎందుకొచ్చాయని ప్రశ్నించారు. ఒకసారి తాను ఉన్న ప్లేస్ లోనే కరెంట్ కట్ అయితే.. ట్వీట్ చేశానన్న కేసీఆర్.. ప్రభుత్వం పట్టించుకోదని పదే పదే చేయడం మానేసినట్లు చెప్పారు. తాను వెళ్లిన 7-8 ప్రాంతాల్లో కరెంట్ కట్ అయిందని పేర్కొన్నారు.బీఆర్ఎస్ హయాంలో అన్ని రంగాలకు నిరంతరాయంగా కరెంట్ ఇచ్చిన తెలంగాణలో ఇప్పుడు కరెంట్ కోతలు పెరిగి ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. సింగరేణిలో బొగ్గు కొరత లేదు, నీటి కొరత లేదు, ఎలాంటి కొరత లేకుండా కరెంట్ కట్ ఎందుకు కట్ అవుతుందని మీడియా ముఖంగా ప్రశ్నించారు. హైదరాబాద్ లో ఇటీవల కురిసిన వర్షానికి చాలా ప్రాంతాల్లో 6-7 గంటలు కరెంట్ కట్ చేశారని వాపోయారు. ప్రగతి, పెట్టుబడులు, ఐటీ కంపెనీల తీరుతెన్నులు గమనించి హైదరాబాద్ ను పవర్ ఐలాండ్ చేశానని, న్యూయార్క్ లో లండన్ లోనైనా పవర్ పోద్దేమో గానీ.. హైదరాబాద్ లో పవర్ పోదనే స్థాయికి తీసుకొచ్చానని.. మళ్లీ హైదరాబాద్ కు పవర్ కట్స్ మొదలయ్యాయని చెప్పుకునే స్థాయికి కాంగ్రెస్ తీసుకొచ్చిందని విమర్శించారు.కరెంట్ లేక లక్షల ఎకరాల్లో పంట నష్టం, మోటార్లు కాలిపోవడం దురదృష్టకరమన్నారు. రైతులు కూడా కరెంట్ షాక్ లు తగిలి మరణించారని,. మంచినీటి సరఫరా వ్యవస్థ కూడా పాడైందని వాపోయారు కేసీఆర్. ప్రతి వేసవిలో తెలంగాణలో మంచినీటి ఇబ్బంది ఉండకూడదని మిషన్ భగీరథను తీసుకొచ్చాం. వీధి కుళాయిలు లేకుండా ఇంటింటికీ నల్లా కనెక్షన్ ఇచ్చాం. దొంగతోపు వంటి గూడెంకు కూడా నీటిని సప్లై చేశాం. వాటర్ బిజినెస్ ఆగింది. 3-4 నెలల్లో మళ్లీ మంచినీటి కష్టాలు మొదలయ్యాయి. దూరప్రాంతాల నుంచి బిందెలు మోస్తున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నాలుగైదు నెలల్లోనే.. కరెంట్ సరిగ్గా లేదు, మంచినీటి సరఫరా లేదు. మరి ప్రభుత్వం ఏం చేసిందని కేసీఆర్ నిలదీశారు. గత ప్రభుత్వం చేసిన అభివృద్ధిని కాపాడలేకపోయింది. 9 ఏళ్లుగా ఉన్నవి ఇప్పుడు ఏమయ్యాయని అడిగారు. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని నిలబెట్టకపోగా మళ్లీ ప్రజల జీవితాలను తొమ్మిదేళ్లు వెనక్కి తీసుకెళ్తుందని దుయ్యబట్టారు.

# మైకులు బంద్... రాష్ట్రంలో ముగిసిన ఎన్నికల ప్రచారం

**హైదరాబాద్,మే 11 (పీసీడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికల ప్రచారం ముగిసింది. గత నెల రోజులుగా సాగుతున్న ప్రచారానికి శనివారం బ్రేక్ పడింది. మైక్‌లు బంద్ అయ్యాయి. ఎన్నికలకు 48 గంటల ముందు సాయంత్రం 6 గంటలకు ప్రచారం ముగించాలన్న ఇసి ఆదేశాల మేరకు, అన్ని రాజకీయ పార్టీలు ప్రచారం ముగించాయి.రాష్ట్రంలో 144 సెక్షన్ విధించారు. సోమవారం(మే 13) ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ జరుగనుండగా, వచ్చేనెల 4న ఓట్ల లెక్కింపు జరగనుంది. రాష్ట్రంలో 17 లోక్‌సభ స్థానాల బరిలో 525 మంది అభ్యర్థులు ఉన్నారు. 51 మంది మహిళా అభ్యర్థులు పోటీలో ఉన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 17 లోక్‌సభ నియోజకవర్గాల్లో 35,809 పోలింగ్ కేంద్రాల్లో 1,09,941 ఇవిఎం యూనిట్లు సిద్ధం చేశారు.లోక్‌సభ ఎన్నికల్లో అన్ని స్థానాలకు కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పోటీ చేస్తున్నాయి. అగ్రనేతలు, ముఖ్యనేతలతో పార్టీలు విస్తృత ప్రచారం నిర్వహించాయి. కార్నర్ మీటింగ్‌లు, రోడ్‌షోలు, బహిరంగ సభల్లో విస్తృతంగా ప్రచారాన్ని హెూరెత్తించాయి. ప్రచార గడువు సాయంత్రంతో ముగియడంతో స్థానికేతరులు జిల్లాల నుంచి వెళ్లిపోవాలని అధికార యంత్రాంగం ఆదేశాలు జారీ చేసింది. సమస్యాత్మక ప్రాంతాలైన ఐదు పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలోని 14 అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో, సాయంత్రం 4 గంటలకే ఎన్నికల ప్రచారం ముగిసింది.ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని సిర్పూర్, ఆసిఫాబాద్ సెగ్మెంట్ పరిధిలో ప్రచారానికి బ్రేక్ పడింది. పెద్దపల్లి లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని చెన్నూరు, బెల్లంపల్లి, మంచిర్యాల, మంథని, వరంగల్ నియోజకవర్గంలోని భూపాలపల్లి, మహబూబాబాద్ పరిధిలోని ములుగు, పినపాక, ఇల్లందు, భద్రాచలం, ఖమ్మం పరిధిలోని కొత్తగూడెం, అశ్వారావుపేట అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో సాయంత్రం 4 గంటలకే ప్రచారనికి తెరపడింది.

### తప్పుడు ప్రచారంపై నిఘా

ప్రచారం ముగియగానే ఓటర్లను ప్రలోభపెట్టేందుకు రాజకీయ పార్టీలు సిద్ధమవుతుండటంతో ఎన్నికల కమిషన్ అప్రమత్తంగా ఉంటోంది. ప్రలోభాలు, హింసాత్మక ఘటనలపై నిఘా పెంచామని



రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ ఇప్పటికే స్పష్టం చేశారు. సామాజిక మాధ్యమాల్లో వదంతులు, తప్పుడు ప్రచారంపై నిఘా కొనసాగుతోంది. అక్రమ మద్యం, డ్రగ్స్ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. సాయంత్రం 5 నుంచి ఈ నెల 13 సాయంత్రం 6 గంటల వరకు మద్యం దుకాణాలు మూసి వేయాలని ఇప్పటికే సీఈవో వికాస్‌రాజ్ ఆదేశాలు జారీ చేశారు.

## మోడీ చివరికి ఆదిత్యానాథ్‌నూ వదలడు: కేజ్రీవాల్



**న్యూఢిల్లీ,మే 11 (పీసీడబ్ల్యూ న్యూస్):** వచ్చే రెండు నెలల్లోనే ప్రధాని మోడీ ఉత్తరప్రదేశ్ సిఎం యోగి ఆదిత్యానాథ్‌ను పదవినుంచి తప్పిస్తారని ఆప్ నేత అరవింద్ కేజ్రీవాల్ చెప్పారు. ఎన్నికల్లో ఒకవేళ ప్రధాని మోడీ గెలిస్తే ఇక ఆయన దూకుడుకు అంతముండదని, ఆయనలోని నియంతను అంతా చూస్తారని కేజ్రీవాల్ చెప్పారు. ప్రధాని మోడీ కేవలం తన కోసం తాను ఒన్ నేషన్ ఒన్ లీడర్ పద్ధతికి దిగుతారు. ఈ క్రమంలో తన పర అనేభేదం లేకుండా తనకు ఎవరు పోటీ అనుకుంటే వారిపై విరుచుకుపడుతారని, ఈ క్రమంలో కొందరు బిజెపి నేతలు కూడా ఆయన ఆగ్రహానికి గురవుతారని , ఇందులో యోగి ఆదిత్యానాథ్ కూడా ఒక్కరని తెలిపారు. విపక్ష నేతలను కటకటాల పాలు చేస్తారు. కొందరు స్వపక్ష నేతలకూ ఈ శిక్ష తప్పదేమో అని కేజ్రీవాల్ వ్యాఖ్యానించారు. అయితే ఈ దేశం మహత్తరమైనది, అత్యంత పురాతనమైనది, ఎప్పుడైతే నియంత మితిమీరడం జరుగుతుందో , ప్రజలు ఆ నియంతను ఎదుర్కొని తోకముడిచేలా చేస్తారు. ఇప్పుడు కూడా ఓ నియంత ప్రజాస్వామ్య అంతానికి తరలివస్తున్నాడని తాను ఈ నేపథ్యంలో 140 కోట్ల మంది భారతీయులకు తెలియచేయదల్చుకున్నానని, వారి స్పందనకు వేడుకుంటున్నానని పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో కేజ్రీవాల్ తెలిపారు.

## కేసీఆర్ దేవరకొండ పర్యటన రద్దు

**హైదరాబాద్,మే 11 (పీసీడబ్ల్యూ న్యూస్):** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దేవరకొండ పర్యటన రద్దయ్యింది. దేవరకొండ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్ర కుమార్ నాయక్ తండ్రి రమావత్ కనీలాల్ నాయక్ పార్థివ దేహానికి నివాళులర్పించడంతో పాటు.. అంత్యక్రియల్లో పాల్గొనేందుకు ఆదివారం నాడు దేవరకొండ వెళ్లాలని కేసీఆర్ నిర్ణయించుకున్నారు. అయితే ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున కేసీఆర్ పర్యటనకు ఆ జిల్లా కలెక్టర్ అనుమతించలేదు. దీంతో కేసీఆర్ తన పర్యటను రద్దు చేసుకున్నారు.



# 13న జరిగే లోకసభ ఎన్నికల్లో ఓరుగల్లులో గులాబీ జెండా ఎగురుతుంది..

**హనుమకొండ ప్రతినిధి, మే 11 (పీసీడబ్ల్యూ న్యూస్):** 13న జరిగే సార్వత్రిక ఎన్నికలలో డాక్టర్ సుధీర్ గెలుపు ఖాయమని, ఓరుగల్లులో గులాబీ జెండా ఎగిరి తీరుతుందని మాజీ మంత్రి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ ధీమా వ్యక్తం చేశారు. శనివారం హనుమకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ 13 వ తారీఖు న జరుగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 17 స్థానాల్లో యావత్ తెలంగాణ రాష్ట్రం మొత్తము వరంగల్ పార్లమెంట్ వైపు చూస్తుంది. బిఆర్ఎస్, బీజేపీ మధ్యలోనే ప్రధాన పోటీ ఇక్కడి ఎన్నికలు తెలంగాణ ఉద్యమ కారుడికి రాజకీయ ద్రోహి కడియం శ్రీహరి,జాతిని అడ్డు పెట్టుకుని పదవులు పొంది జాతిని అనుగదొక్కిన ద్రోహి కడియం శ్రీహరి నీచ,నీకృష్ట్ పనులు చేసిన వ్యక్తి కడియం శ్రీహరి బిఆర్ఎస్ పార్టీ నుండి కెసిఆర్ ఆరూరి రమేష్ ను రెండు సార్లు ఎమ్మెల్యే గా గెలిపిస్తే పార్టీ కి వెన్ను పోటు పొడిచి బీజేపీ పార్టీ లో చేరారు. గురు, శిష్యులు ఒక చీకటి ఒప్పందం కుదుర్చుకుని వరంగల్ ప్రజల ముందుకు వివిధ పార్టీల నుండి వస్తున్నారు. నీచ, నీకృష్టులైన కడియం ఆరూరి లను చిత్తు చిత్తు గా ప్రజలు ఓడిస్తారని, పార్టీ కి ద్రోహం చేసిన నాయకులకు ప్రజా క్షేత్రంలో తప్పక బుద్ధి చెప్పాలి. మా కార్యకర్తలె మాకు కొండంత అండ ప్రజలను మభ్య పెట్టి కాంగ్రెస్ పార్టీ అధికారం చేజిక్కించుకుంది.బిఆర్ఎస్, బిజెపి ల లోపాయి కార ఒప్పందం ఉంటే హుజూరాబాద్ లో పాడి కౌశిక్ రెడ్డి, ఈటల రాజేందర్ ను ఓడించింది, నిజం కాదా బీజేపీ, కాంగ్రెస్ లు ఒక్కటై కెసిఆర్ పైన మా లాంటి నాయకుల పైన కక్ష్య సాధిం పులకు గురిచేస్తున్నారు.ఓటమి భయం తోనే దేశ,రాష్ట్ర అగ్రనేతలు వరంగల్‌కు వస్తున్నారు వారి ఉనికిని చాటుకునే ప్రయత్నం





చేస్తున్నారు. కడియం శ్రీహరి కి ఈ ఎన్నికతో రాజకీయంగా చాప్టర్ క్లోజ్ అవుతుందన్నారు. కడియం బిఆర్ఎస్ పార్టీ కి రాజీనామా చేసి ఎంఎల్ఏ పదవికి రాజీనామా చేసి స్టేషన్ ఘనపూర్ లో పోటీ చెయ్యాలి. డాక్టర్ సుధీర్ కుమార్ మాట్లా డుతూ.. వరంగల్ లో బిఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుంది. కార్య కర్తలు చాలా కసి తో పనిచేస్తున్నారు. కేసీఆర్ పైన అనుచిత వ్యా ఖ్యలు చేస్తున్న రేవంత్ రెడ్డికి తగిన బుద్ధి చెప్పాలని మా కార్యకర్తలు ప్రాంతీయ పార్టీ లు సెక్యులర్ పార్టీలు బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు అగ్రనేతలు వరంగల్ లో పర్యటించిన జాతీయ పార్టీల కు ఓటమి తప్పదని, కడియం కావ్య డమ్మీ క్యాండిడేట్ ఆరూరి రమేష్ అని, కడియం శ్రీహరి ఇద్దరు ఒకే గూటికి చెందిన వారు బిఆర్ఎస్, బిజెపిల ప్పటిక ఒకటి కావు, కాంగ్రెస్ లో మూడు వర్గాలు ఉన్నా యి. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ బీజేపీ తో అనుభందగా ఉంటుంది. ఓరుగల్లులో బిఆర్ఎస్ పార్టీ తప్పక విజయం సాదిస్తుంది మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ.. 42 సంవత్సరాల నా రాజకీయ ప్రస్థానం లో వరంగల్ పార్లమెంటు లో బిఆర్ఎస్ జెండా ఎగురవేయ బోతుంది. రేవంత్ రెడ్డి మోస మాటలు ప్రజ లకు చెప్పి గద్దేనెక్కిండు కడియం శ్రీహరి, డాక్టర్ సుధీర్ కుమార్ ఒక ఉద్యమ కారుడు నిఖార్సైన మాదిగ బిడ్డ అవినీతి కి తావులేని వ్యక్తి సుధీర్ కుమార్ అసెంబ్లీ ఎన్నికల ముందు కెసిఆర్ కి 20 సీట్లు మార్చమని తెలిపినం ముందే మా పార్టీ ఓటమి నీ గ్రహీ నిచినం దుర్మార్గులు అయినా వారిని ప్రజలు గెలిపించరు. కేసీఆర్ అనేక సంక్షేమం, అభివృద్ధి కార్య క్రమాలు ప్రజల కోసం చేపట్టా రు. రైతు రుణ మాఫీ డిసెంబర్ 9 లోపు చేస్తామని మోసం చేశారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన ఆరు గ్యారెంటీ లలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన నాటి నుండి నీరు పేదలకు ఆరోగ్య శ్రీ ద్వారా వైద్య సేవలు లేవు. ఇచ్చిన హామీ లను విస్మరించిన మీకు ప్రజలు ఎందుకు ఓటు వెయ్యాలి నాటి నుండి అధికారం కోసం అడ్డదారులు తొక్కే వ్యక్తి కడియం నీకు రాజకీయ భవిష్యత్ ఇచ్చింది నేను కేసీఆర్ ఇచ్చిన పదవులు అనుభవించి వెన్నుపోటు పొడిచి కాంగ్రెస్ పార్టీ లో చేరవు కేసీఆర్ నీకు ఏ ద్రోహం చేసిండని కెసిఆర్ ను ఎన్నికలు ఉంటే అందరినీ కలుస్తాడు. ఎన్నికల తరువాత ముఖం చాటేస్తాడని విమర్శించారు. కడియం నీకు దమ్ము, ధైర్యం ఉంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయ్యాలి. ఆరూరి రమేష్ అవినీతి పరుడు,భూ కబ్జా దారుడు మోస పూరిత రాజకీయాలను ప్రజలు తరిమి కొడుతారు. రేవంత్ రెడ్డి ఆర్ఎస్ఎస్ భావజాలం నుండి వచ్చిన వ్యక్తి విభజన చట్టం లో ఇచ్చిన హామీలను అమలు చెయ్యని బీజేపీ పార్టీ కి ఎందుకు ఓటు వెయ్యాలి. బీజేపీనీ నమ్మకూడదు సాగు నీటి కోసం మహారాష్ట్ర బా బ్లీ ప్రాజెక్ట్ వద్ద కొట్లాడి పోలీస్ ల దెబ్బలు తిన్న చరిత్ర నాది సుధీర్ కుమార్ వరంగల్‌లో ముప్పయి వేల మెజారిటీతో గెలుస్తారు.

# తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు పతనం

**- బిజెపి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు రాదారపు శివకుమార్**

**గీసుగొండ, మే 11 (పీసీడబ్ల్యూ న్యూస్):**పరకాల నియోజకవర్గం, గీసుగొండ మండలం, గ్రేటర్ వరంగల్ 15 వ డివిజన్ మొగిలిచెర్ల లో బిజెపి డివిజన్ అధ్యక్షులు బిల్లా రమేష్ ఆధ్వర్యంలో మొగిలిచేర్ల, గోపాల్ రెడ్డి నగర్,పోగుల ఆగయ్య నగర్, రెడ్డి పాలెం,లో ఉన్నటువంటి 133,134,135,136,140 పోలింగ్ బూత్ లలో అరూరి రమేష్ గెలుపే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరిస్తూ డమ్మీ ఈవీఎం మిషన్లో ఓటు ఎలా వేయాలో, ఈవీయం మిషన్లో ఆరూరి రమేష్ గుర్తు 1వ నెంబర్ వివరిస్తూ ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బిజెపి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు రాదారపు శివకుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో మూడు నెలల క్రితం జరిగిన ఎమ్మెల్యే ఎన్నికలలో ఉన్న కాంగ్రెస్,బి ఆర్ ఎస్ గ్రాఫ్ ఇప్పటి ఎంపీ ఎన్నికల లో మొత్తం పడిపోయిందని అన్నారు. రాష్ట్రంలో ఎవరున్నా భారతదేశంలో మాత్రం నరేంద్ర మోడీ ఉండాలని ప్రజలే అంటున్నారని అన్నారు. కొద్ది రోజుల క్రితం ఎమ్మెల్యే ఎన్నికలలో కాంగ్రెస్ ఇచ్చినటువంటి వాగ్దానాలను నెరవేర్చక , ప్రజలు నమ్మక తెలంగాణ ముఖ్యమంత్రి దేవతలపై




ప్రమాణాలు చేయడం ఎంత విడ్డూరం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ మంత్రులు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పొర్లు దండాలు పెట్టిన ఇదివరకు ఉన్న ఎంపీ సీట్లను కాపాడుకోలేరని దుయ్యబట్టారు.కాంగ్రెస్,బి ఆర్ ఎస్ పార్టీలు ఈ ఎంపీ ఎన్నికల తర్వాత పతనం కావడం ఖాయమని జోష్యం చెప్పారు. ఆరూరి రమేష్ గెలుపు కోసం ప్రతి బిజెపి కార్యకర్త భారతదేశ సరిహద్దు సైనికుల వలె పనిచేయాలని, ఆరూరి రమేష్ లక్ష మెజార్టీతో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.రజకులు బట్టలు ఇస్త్రీ




చేస్తున్న ఇస్త్రీ పెట్టతో జిల్లా ఉపాధ్యక్షులు రాదారపు శివ కుమార్ బట్టలు ఇస్త్రీ చేసి అరూరి రమేష్‌కు ఓటు వేసి గెలిపించాలని రజకులను కోరారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా జిల్లా కార్యదర్శి ఆడెపు రమేష్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కామగోని రఘుపతి, డివిజన్ నాయకులు, లెంకల పెల్లి స్వామి, నరిశెట్టి చంద్రమౌళి, రాధారపు మల్లికార్జున్, గణిపాక స్వామి, గబ్బెట శ్రీనివాస్, కునమల్ల రవి, శ్రీపతి వేణు, కల్వచర్ల రవి, రానె రాజు, తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు నిత్యం అప్రమత్తంగా ఉండాలి

**- కేంద్ర ఎన్నికల వ్యయ పరిశీలకులు ధీరజ్ సింగా**

**వరంగల్ ప్రతినిధి, మే 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు నిత్యం అప్రమత్తంగా ఉండాలని కేంద్ర ఎన్నికల వ్యయ పరిశీలకులు ధీరజ్ సింగా అన్నారు. శనివారం ఆయన వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని ఖమ్మం ప్రధాన రహదారి నాయుడు పెట్రోల్ పంప్ వద్ద గల చెక్ పోస్ట్ ను, ఎం జి ఎం ఆసుపత్రి ఆన్ లిమిటెడ్ వద్ద గల చెక్ పోస్టు లను అస్మికంగా సందర్శించి బృందాలు ఫ్లైయింగ్ స్క్వాడ్ నిర్వర్తిస్తున్న విధులను పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యయ పరిశీలకులు మాట్లాడుతూ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నిఖచ్చితంగా అమలు చేయాలని అన్నారు. వచ్చే 48 గంటలు మరింత అప్రమత్తంగా ఉంటూ ప్రలోభాలకు గురి చేసే చర్యలను నిరోధించుటకు గట్టి నిఘా పెట్టాలని అన్నారు. స్టాటిక్ సర్వలేన్స్, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, నిబద్ధతతో ఎన్నికల విధులను నిర్వహించాలన్నారు. ఎన్నికల సంఘం నిబంధనలను పక్కగా పాటించాలన్నారు. ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని, డబ్బు, మద్యం ఇతర వస్తువుల పంపిణీ పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అనంతరం వర్ధన్నపేట నియోజక వర్గంలోని చింత నెక్కొండ చెక్ పోస్టును ఆయన పరిశీలించారు. .ఈ కార్యక్రమంలో ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి అజిత్ రెడ్డి, లైజన్ ఆఫీసర్ నయిమ్ తదితరులు పాల్గొన్నారు.



# పరకాల ప్రచారంలో జోరు పెంచిన బిజెపి

**- ఈవీఎం నమూనాలతో విస్తృత ప్రచారం చేసిన బిజెపి నాయకులు**




**పరకాల, మే 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల పట్టణంలో బిజెపి ప్రచారం జోరు అందుకుంది. ఈవీఎం నమూనాలతో పరకాల పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి ఆధ్వర్యంలో పట్టణ కమిటీ బిజెపి ఎంపీ అభ్యర్థి ఆరూరి రమేష్ గెలుపుకై విస్తృత ప్రచారం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా 200 మంది కార్యకర్తలతో కలిసి షాపులలో, హొటళ్లలో, పండ్ల బండ్లు, పట్టణంలో ఉన్న ప్రజలను ఇంటింటికి వెళ్లి కలసి మే 13 తేదిన జరిగే ఎన్నికల్లో కమలం పువ్వుకు ఓటు వేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్, కాచం గురు ప్రసాద్ , జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.పి జయంత్ లాల్, కార్యదర్శి ఎర్రం రామన్న, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు బాసాని సోమరాజు, కౌన్సిలర్లు కొలనుపాక భద్రయ్య, బెజ్జంకి పూర్ణ చారి, పట్టణ ప్రధాన కార్యదర్శులు గాజుల నిరంజన్, కుక్కల విజయ్ కుమార్, పట్టణ ఉపాధ్యక్షుడు సంఘ పుషోత్తం, నాగవెల్లి రంజిత్ కుమార్, సీనియర్ నాయకులు దగ్గు విజేందర్ రావు, చందుపట్ల రమణారెడ్డి, పోట్లపల్లి సుధాకర్ రావు, రూరల్ అధ్యక్షులు ముస్కే దేవేందర్, ప్రధాన కార్యదర్శి రాజేంద్రప్రసాద్, పట్టణ మహిళా మోర్చా అధ్యక్షులు వెలిశెట్టి శారద, శక్తి కేంద్ర ఇన్చార్జీలు, బూత్ అధ్యక్షులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# మతోన్మాద బిజెపిని అవినీతి బిఆర్ఎస్‌ను ఓడించండి

**- కాంగ్రెస్ అభ్యర్థి కావ్యను గెలిపించండి**

**- జిల్లా కాంగ్రెస్ నాయకుడు సాయిలి ప్రభాకర్**



**గీసుగొండ, మే 11(పీసీడబ్ల్యూ న్యూస్):** గీసుగొండ మండలం బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే యువతకు యాట రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని యావత్ యువతను మోసం చేసింది అదే విధంగా ఎల్ఐసి, రైల్వే విమానశ్రయం లాంటి దేశంలో ఉన్నటువంటి ప్రభుత్వ రంగ సంస్థల అన్నింటిని ప్రవేట్ పరం చేశారు. అదేవిధంగా విదేశీ బ్యాంకుల్లో ఉన్నటువంటి నల్లధనాన్ని తీసి ప్రతి కుటుంబానికి 15 లక్షల రూపాయలు అకౌంట్‌లో వేస్తానని మోసం చేశారు విద్య వైద్యానికి ప్రాధాన్యత లేదు మత విద్వేషాలను రెచ్చగొట్టి ఓట్లను దండుకోవాలని ప్రయ త్నం చేస్తుంది కాబట్టి ఒక వైపున యువతను కార్మికులను రైతుల ను ప్రభుత్వ రంగ సంస్థలను యావత్ ప్రజలను మోసం చేసిన బిజెపిని అదేవిధంగా మిగులు బడ్జెట్తో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని 7 లక్షల కోట్ల అప్పుల పాలు చేసిన బిఆర్ఎస్ ను ఓడించాలని పనిచేసే కాంగ్రెస్ అభ్యర్థిని అభ్యర్థులను గెలిపించాలని జిల్లా కాంగ్రెస్ నాయకుడు సాయిలి ప్రభాకర్ కోరారు.

# మానవత్వంతో అన్నలాగా ఆదుకుంటున్న పరకాల కౌన్సిలర్



**పరకాల, మే 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇటీవల శాయంపేట మండలం పెద్దకోడేపాక గ్రామానికి చెందిన పద్మశాలి కులం కు సంబంధించిన దాసరి మల్లేష్ అనే వ్యక్తి అనారోగ్యంతో మరణించడం జరిగింది, అతడికి భార్య ఇద్దరు చిన్న పిల్లలు కలరు. వారికి సహాయం చేయాలనే ఉద్దేశంతో ఈరోజు పరకాల మున్సిపాలిటీ 9వ వార్డు కౌన్సిలర్ బెజ్జంకిపూర్ణ చారి, వారి వద్దకు వెళ్లి వారిని పరామర్శించి వారికి 50 కిలోల బియ్యం, నిత్యవసర సరుకులు ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో, సంఘపురుషోత్తం, వావిలాల వీరయ్య, బోద్దుల మొగిలి, దాసరి రవి, ఐలు మల్లక్క,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజ్గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మరెడ్డి గెలుపే అంతిమ లక్ష్యం

**మేడ్చల్ –మల్కాజ్గిరి, మే 11(పిసిడబ్ల్యూ న్యూస్):**మేడ్చల్ జిల్లా దమ్మాయి గూడ మున్సపాలి లోని రాజీవ్ గృహ కల్ప కాలనీలోని ఒకటవ, రెండవ మరియు మూడవ వార్డు ల్లో కౌన్సిలర్స్ నాను నాయక్, శ్రీమతి నాగయ్య పల్లి సుజాత శ్రీనివాస్ మరియు శ్రీమతి కొత్త హేమలత శ్రీనివాస్ గౌడ్ గార్లు కాలనీ ప్రజలతో కారు గుర్తు కు ఓటు వేసి అత్యంత గొప్పగా దేశం లోనే అత్యధిక మెజారిటీ తో గెలిపించని కోరారు. ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమం లో మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి శ్రీ రాగిడి లక్ష్మ రెడ్డి,మేడ్చల్ శ్యాసన సభ్యులు శ్రీ సి హెచ్ మల్లారెడ్డి, మున్సిపల్ చైర్మన్ శ్రీ ప్రణీత శ్రీకాంత్ గౌడ్, దమ్మాయి గూడ బిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ తిరుపతి రెడ్డి, మాజీ ఎమ్‌పిటిసి కొత్త శ్రీనివాస్ గౌడ్, కో ఆప్షన్ షైక్ షాదుల్లా, నరేష్, గౌతమ్, రాజేష్, పార్టీ శ్రేణులు ప్రజలు, మహిళా మణులు, య్ుత్ సభ్యులు పాల్గొన్నారు.



## బలరాం నాయక్ గెలుపు కొరకు విస్తృత ప్రచారం

**- జడ్పీటీసి బండి వెంకటరెడ్డి**



**కురవి,మే11(పిసిడబ్ల్యూ న్యూస్):** పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో మహబూబాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ విజయాన్ని ఆకాంక్షిస్తూ ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్.జాటోత్ రామచందర్ నాయక్ ఆదేశాల మేరకు కురవి మండల బంచరాయి తండా గ్రామ పంచాయితీలో జెడ్పిటిసి బండి వెంకటరెడ్డి విస్తృత ప్రచారం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేసే అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ నుండి మాజీ వార్డు సభ్యుడు లూనావత్ లక్ష్మణ్, లూనావత్ లక్ష్మి , లూనావత్ దశరథ్, భుక్య ఆప్స తదితరులు కురవి మండల జడ్పిటిసి బండి వెంకటరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు లూనావత్ విజయ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లోకి కండువా కప్పి ఆహ్వానించారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లునావత్ పున్నం నాయక్,మాజీ రైతు కోఆర్డినేటర్ బాణోతు రామారావు, యూత్ అధ్యక్షులు లూనావత్ కృష్ణ, సేటియా అప్పారావు చింటూ పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్రావు అత్యధిక మెజార్టీతో గెలిపే మా లక్ష్యం





**గంగాధర, మే 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గంగంగాధర మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రజా కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రెస్ మీట్ కార్యక్రమంలో పాల్గొన్న చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు మేడిపల్లి సత్యం గారు, అనంతరం ఆయన మాట్లాడుతూ మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో వెలిచాల రాజేందర్ రావుని చొప్పదండి నుండి భారీ మెజార్టీ ఇచ్చి గెలిపించిగలరని విజ్ఞప్తి చేశారు. ఇట్టి కార్యక్రమానికి సత్తు కనుకయ్య,వేముల భాస్కర్, వెలిచాల తిరుమలరావు, పులకం నరసయ్య, గంగాధర సుదర్శన్, పెంచాల చేందు పెరుమళ్ళ మనోహర్, రమేష్, దాతు అంజి, నునుగొండ బాబు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## మల్కాజ్గిరి బీఎస్పీ అభ్యర్థి శీలం అనిత రెడ్డి గెలుపు కొరకు ప్రచారం

**మేడ్చల్ -మల్కాజ్గిరి, మే 11(పిసిడబ్ల్యూ న్యూస్):** మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి శిలం అనిత రెడ్డి గెలుపు కొరకు ఈరోజు ప్రచారంలో బాగంగా చివరి రోజు పోచారం మున్సిపాలిటీలో మేడ్చల్ అసెంబ్లీ అధ్యక్షులు చీర్యాల జంగయ్య ఆధ్వర్యంలో శీలం అనితా రెడ్డి తో కలిసి గడుప గడుప ప్రచారం చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రవల్లి మల్లేష్ మరియు జిల్లా సీనియర్ నాయకులు సుల్తాన్ రఘు మరియు సీనియర్ నాయకులు భీమ్శంకర్ కాంబ్లె మరియు శాంత ల కార్యకర్తలు మహిళా నాయకురాండ్లు పాల్గొన్నారు.



## రిజర్వేషన్ల రక్షణ కోసం ఇండియా కూటమిని గెలిపించండి

**- సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి**



**మరిపెడ, మే 11(పిసిడబ్ల్యూ న్యూస్):** రాజ్యాంగాన్ని పరిరక్షిం చుకుని రిజర్వేషన్లను కాపాడు కోవాలంటే బిజెపి, బిఆర్ఎస్‌లను ఓడించి ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. మరిపెడ మున్సిపల్ కేంద్రంలో ఇండియా కూటమి అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపు కోసం సిపిఐ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ఈ సందర్భంగా నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గత రెండు దఫాలుగా ఎన్నికలలో బిజెపి ప్రధాన వాగ్దానాలైన యువతకు ఏట రెండు కోట్ల ఉద్యోగాలు, 100 రోజుల్లో ధరలు తగ్గించడం, నల్లధనాన్ని వెలికి తీసి ప్రతి పేద కుటుంబానికి 15 లక్షల రూపాయలు ఇస్తానని వాగ్దానాలు నెరవేర్చకపోగా, మత ప్రాంత విద్వేషాలు రగల్చి భారత రాజ్యాంగాన్ని మార్చాలని,రిజర్వేషన్లను తీసివేయాలని బరితెగించి మాట్లాడుతున్న బిజెపికి తెర వెనుక మిత్రుడైన బిఆర్ఎస్ కి ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ,అబ్దుల్ రషీద్, పోలెపాక వెంకన్న, పి జనార్ధన్ ,ఎం శరత్,నాగరాజు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజ్గిరి పార్లమెంట్ బిఎస్పి అభ్యర్థి శీలం అనితా రెడ్డి గెలుపు కోసం విస్తృత ప్రచారం



**మేడ్చల్-మల్కాజ్గిరి, మే 11(పిసిడబ్ల్యూ న్యూస్):** బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికల ప్రచారం లో బాగంగా ఉప్పల్ అసెంబ్లీ నియోజక వర్గం లోని చిలుకానగర్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఏనుగు గుర్తుకు ఓటు వేసి శీలం అనిత రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కార్యవర్గ సభ్యులు రాగిరి జ్ఞానేశ్వర్,ఉప్పల్ అసెంబ్లీ అధ్యక్షులు ముస్త్యాల శివ కృష్ణ , నాచారం డివిజన్ అధ్యక్షులు బందారం బాబు ,నాచారం డివిజన్ ఇన్చార్జి మింద్రాల నర్సింగ్ రావు, మీర్పేట్ డివిజన్ ఇంచార్జీ పంగా ప్రభాకర్ ,సీనియర్ నాయకులు మూస్త్యాల కనకబాబు ,నర్సింహులు తదితరులు బిఎస్పి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.

## కుల మతాలకు అతీతంగా భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

**ఏవైయస్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య.**



**చిట్యాల, మే 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు సరిగొమ్ముల రాజేందర్ అద్యక్షతన సంఘం సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మల్లయ్య మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ని విద్యార్థి దశలో ఉన్నప్పుడు అన్ని అవమానాలు ఎదుర్కొని పట్టుదలతో ఉన్నత చదువులు చదివి భారత రాజ్యాంగాన్ని రచించిన గొప్ప మేధావి అన్నారు. దళితులలో చైతన్యం తీసుకు రావడానికి ఎంతో కృషి చేశారని చెప్పారు భారత రాజ్యాంగంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ కుల మతాలకు అతీతంగా ఓటు హక్కు కల్పించారని ఆ ఓటు చాలా విలువైనది. ఆ నిర్ణయం అందరు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. అదే ఓటు తో గెలిచి రాజ్యాంగాన్ని మారుస్తామని మాట్లాడడం సిగ్గు చేటన్నారు. రాజ్యాంగాన్ని మార్చితే దళితులు బానిసత్వం తో అవమానాలు ఎదుర్కొనవలసి వస్తుంది అని తెలిపారు. రాజ్యాంగాన్ని మార్చడం కాదు సవరణలు చేయాలని కోరారు .మన భారత దేశంలో ప్రజలు మహిళలు యువకులు కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు బడుగు బలహీన వర్గాలైన ఎస్సీ ఎస్టీ, బిసి, మైనార్టీ కులాలు కుల మతాలకు అతీతంగా ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు సరిగొమ్ముల రాజేందర్ మండల ప్రధాన కార్యదర్శి మ్యాదారి సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## కవిత గెలుపు - మహబూబాబాద్ అభివృద్ధికి మలుపు అంటూ బిఆర్ఎస్ ప్రచార హెూరు



**బయ్యారం, మే 11(పిసిడబ్ల్యూ న్యూస్):** మండల కేంద్రంలో మహబూబాబాద్ బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి మాలోత్ కవిత,మహబూబాబాద్ జడ్పీ చైర్మన్ అంగోత్ బిందు అధ్వర్యంలో బయ్యారం సంత రోడ్ నుండి సాయిబాబా గుడి వరకు జరిగిన ఇంటింటి ప్రచారంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్,బిజెపి ల ప్రజా వ్యతిరేక విధానాలను వివరిస్తూ ప్రజలకు మేలు జరగాలంటే,తెలంగాణ బాగుపడాలంటే బి ఆర్ ఎస్ ను గెలిపించుకోవలసిన అవసరం ఎంతో ఉందని కావున బిఆర్ ఎస్ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాలోత్ కవిత కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించుకొని మహబూబాబాద్ వాణి పార్లమెంట్ లో వినిపించేలా చేద్దామని ఆంగోతి బిందు ప్రతి ఓటరుకు విజ్ఞప్తి చేశారు. ఇంటింటి ప్రచారం లో బి ఆర్ ఎస్ బయ్యారం మండల అధ్యక్షులు తాతా గణేష్, నాయకులు అంగోత్ శ్రీకాంత్ ,ఏనుగుల ఐలయ్య,పాక్స్ వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ, జరుపుల శ్రీను,బండమీది సంపత్, అడిదల వీరభద్రం,లక్ష్మణ్ నాయక్, గౌరారం ఎంపీటీసీ వజ్జ భద్రయ్య, మాజీ సర్పంచ్ వాంకుడోత్ జగన్, తాటి వెంకన్న మురళీకృష్ణ,నీలారపు సంపత్,రేఖ యాకయ్య, మండా నవీన్,టిల్లు, కీర్తి ఉదయ్, ఉమేష్,నవీన్,గణేష్ ప్రశాంత్ సందీప్,పాషా,శరత్ మరియు మండల నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ అభివృద్ధి కోసం కారు గుర్తు ఎంపీ సీటును గెలిపించండి

**- తొర్రూర్ పార్టీ కార్యాలయంలో ప్రెస్‌మీట్ ఏర్పాటుచేసిన మాజీ మంత్రి**



**తొర్రూర్, మే 11 (పీసిడబ్ల్యూ న్యూస్):** ఈనెల 13వ తేదీన పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీగా పోటీ చేస్తున్న వరంగల్ అభ్యర్థి కారు గుర్తుపై ఓటు వేసి అధిక ఓట్లతో గెలిపించాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం తొర్రూరు మండల కేంద్రంలో గల టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు ప్రసంగించారు. టిఆర్ఎస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి ప్రజలకు మేలు కలిగే విధంగా చేశారని వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత మాటలతో ప్రజల్లో నమ్మపలికి ఓట్లు వేయించుకుని గెలిపించారే తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదని అన్నారు. పాలకుర్తి నియోజకవర్గం లోమంజూరైన 1000 కోట్ల సంక్షేమ పథకాల పనులు కుంటుపడిపోయాయని, ప్రజలకు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ వాగ్దానాలు కళ్యాణ లక్ష్మి, రైతుల రుణమాఫీ చేస్తానని చెప్పి రైతులకు మేలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి కానీ బిజెపి పార్టీ కానీ ఓటు వేసి గెలిపిస్తే అభివృద్ధి శూన్యమే తప్ప ప్రజలకు ఒరిగేది ఏం లేదని అన్నారు. గత ప్రభుత్వం టిఆర్ఎస్ పార్టీ ప్రజలకు ఎంత మేలు చేసిందో గమనించుకొని వరంగల్ పార్లమెంటు స్థానాన్ని అలాగే మహబూబాబాద్ పార్లమెంట్ స్థానాన్ని కారు గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి అధిక ఓ మెజార్టీతో గెలిపిస్తేనే అభివృద్ధి అవుతుందని పేర్కొన్నారు పాలకుర్తి , కొడకండ్ల, దేవరుప్పుల మండలాలలో పొలాలని ఎడారులుగా మారాయని అలాగే మడిపల్లి, కంటయపాలెం, గుర్తురు గ్రామాల చెరువులను పరిశీలించడం జరిగిందని నీరు లేక వెలవెల పోతున్నాయని అన్నారు.

## కాంగ్రెస్ పార్టీకే బీసీల సంపూర్ణ మద్దతు

**- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవి కృష్ణ గౌడ్**



**హనుమకొండ ప్రతినిధి, మే 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** దేశవ్యాప్తంగా బీసీల ఆకాంక్షలు నెరవేరాలంటే కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడమే ఏకైక పరిష్కారమని, బీసీలను నట్టేట ముంచిన భారతీయ జనతా పార్టీ, భారత రాష్ట్ర సమితి పార్టీలకు ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ గౌడ్ ఒక ప్రకటనలో అన్నారు. శనివారం హనుమకొండలో రవి కృష్ణ గౌడ్ మాట్లాడుతూ.. కులగణన జరగడం ద్వారానే బీసీల రిజర్వేషన్ పెంపు, రిజర్వేషన్ ఫలాలు సాధ్యమవుతాయని, అందుకే లోక సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బీసీ సంక్షేమ సంఘం పక్షాన తమ పూర్తి మద్దతు తెలుపుతున్నట్లు ప్రకటించారు.కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మొదటి సంతకం బీసీ కులగణ న చేపడతా అని రాహుల్ గాంధీ మేనిఫెస్టోలో పొందుపరిచినట్లు తెలిపారు. పదేళ్లుగా దేశంలోని బిజెపి, రాష్ట్రంలోని కెసిఆర్ ప్రభుత్వం బీసీలను అన్ని రంగాలలో మోసం, దగా చేస్తూ వస్తున్నాయని దుయ్యబట్టారు. కేంద్రంలో మోడీ బీసీ మంత్రిత్వ శాఖ, బీసీల కులగణన ఏర్పాటు చేయకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. రాజకీయాల పార్టీల అతీతంగా బీసీలందరూ మే 13న జరుగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల చేతి(హస్తం) గుర్తుకు ఓటు వేసి వారి ని గెలిపించి మన హక్కులను సాధించుకుందామని రవికృష్ణ గౌడ్ విజ్ఞప్తి చేశారు.

## అత్త కోడళ్ళ పోరాటయి డాక్టర్ కడియం కావ్య గెలుపు కోసం ఆరాటం

**- భగభగ మండే ఎండలో సైతం పాలకుర్తి ఎమ్మెల్యే చేస్తున్న ప్రచారం.**




**తొర్రూర్, మే 11 (పీసీడబ్లు న్యూస్):** ఈ ఆరాటం ఎవరికోసం, ఈ పోరాటం దేనికోసం? భగభగ మండే సూర్యుడు సైతం వీరి ప్రచారాన్ని చూసి బాధపడుతున్నాడు తప్ప ఏమి చేయలేక నిమ్మకుండిపోయాడు సూర్య భగవానుడు. అలా నాడు అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు కోసం పోరాడిన వీరిద్దరూ( ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి) నేడు కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేస్తున్న డాక్టర్ కడియం కావ్య గెలుపు కొరకు శక్తి వంచన లేకుండా అహర్నిశలు మండుటెండల్లో సైతం లెక్కచేయకుండా పాలకుర్తి నియోజకవర్గం లోని పాలకుర్తి దేవరుప్పుల, కొడకండ్ల ,రాయపర్తి, తొర్రూర్ మండలాల అన్ని గ్రామా పంచాయతీలలో గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపై ఓటేసి డాక్టర్ కడియం కావ్య గెలిపించాలని కోరుతున్నారు .వీరి ప్రచారాన్ని చూసిన ఓటర్లు కొందరు ఎంపీ స్థానంలో ఉన్న కడియం కావ్యం గెలిపిస్తేనే అన్ని రకాల మేలు జరుగుతుందని కొందరు అభిప్రాయపడుతున్నారు.



కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే మీకు ఏమి మేలు జరుగుతుందని మరికొందరు దుష్ట శక్తులు ఆ పార్టీకి ఓటు వేయవద్దని ప్రచారం చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి ప్రచారమే వరంగల్ పార్లమెంటు కాంగ్రెస్ తరపున పోటీ చేస్తున్న కడియం గెలుపు కోసం పునాది వేసినట్లే అని కొందరు భావిస్తున్నారు.వీరి పోరాటం పాలకుర్తి నియోజకవర్గం నుండి ఎంపీ స్థానానికి పోటీ చేస్తున్న కడియం కావ్య కేవలం పాలకుర్తి నియోజకవర్గం లోని 50 నుండి 70 వేల మధ్యలో గెలుస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలో ఉన్న ఓటు బ్యాంకు అసెంబ్లీ ఎన్నికల్లో 50 వేల మెజార్టీ లతో గెలవగా ఇప్పుడు టిఆర్ఎస్ లో ఉన్న నాయకులు కార్యకర్తలు ఎంతోమంది కాంగ్రెస్ కండువా కప్పుకోగా ఇంకా ఎక్కువ ఓట్లతో గెలువాల్సి ఉంటుందంటున్నారు.

# పార్లమెంట్ ఎన్నికలకు ములుగు జిల్లా పోలీస్ సర్వం సిద్ధం

**- మావోయిస్ట్స్ ప్రభావిత పోలింగ్ కేంద్రాలలో పటిష్ట భద్రత: జిల్లా ఎస్పీ డా. శబరిష్**

**ములుగు, మే 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** పార్లమెంట్ ఎన్నికలు సందర్భంగా ములుగు జిల్లాకు పెద్ద ఎత్తున హైదరాబాద్ ఖమ్మం హనుమకొండ నల్గొండ వంటి జిల్లాల నుండి అటవీ శాఖ టిఎస్-ఎస్ పి బాలగాలను జిల్లా ఎస్పీ రప్పించడం జరిగినది. ఈరోజు ములుగు కేంద్రంలో గల డీఎల్ఆర్ గార్డెన్ లో వీరందరికి ఎన్నికల నియమావళి పట్ల ఎస్ పి ఖచ్చితమైన సూచనలు అందించడం జరిగినది.పోలింగ్ లొకేషన్ పోలింగ్ కేంద్రాలలో అవలంభించ వలసిన తీరు, ఓటర్ క్యూ లైన్ నిర్వహణ పోలింగ్ కేంద్రాలలో 100 మీటర్స్ 200 మీటర్స్ పరిధిలో పాటించవలసిన మార్గ దర్శకాలను ఎస్ పి అందించడం జరిగినది. అలాగే పోలింగ్ కేంద్రంలోనికి మొబైల్ ఫోన్ లను అనుమతించరాదు, ఈవీఎం ల ను ధ్వంసం చేయడానికి ఉపయోగించు కత్తులు రాడ్లు వంటి ఆయుధాలు మంటలు కలిగించు అగ్గిపెట్ట పెట్రోల్ వంటి వస్తువు లను అనుమతించరాదు అలాగే ఆయుధాలు కలిగిన ప్రభుత్వ



అధికారులను సైతం అనుమతించరాదని ఓటర్లతో మర్యాదగా ప్రవర్తించాలని వృద్ధులకు గుడ్డివారికి సహకారంగా ఉండాలని తెలియచేసారు.పోలింగ్ లొకేషన్ లోకి వాహనాలకు అనుమతి లేదని పార్టీ జెండాలు కానీ గుర్తులు కానీ కేంద్రంలోనికి అనుమ తించరాదని పోలింగ్ కేంద్రం లోపల ప్రచారానికి అనుమతి లేదు పోలింగ్ కేంద్రాల చుట్టుప్రక్కల లౌడ్ స్పీకర్ ల తో రాజకీయ పాటలు వంటివి నిషేధం అని పోలీసు సిబ్బంది ఎవరు కూడా తమ డ్యూటీ పాయింట్లను ఎట్టి పరిస్థితిలో వదిలి వెళ్ళకూడదని



తెలియజేస్తూ పోలీస్ అనే వ్యక్తి సమస్యను తీర్చేవిధంగా ఉండాలి కానీ సమస్యగా మారకూడదని ప్రతి ఒక్క పోలీస్ ఎన్నికల నియ మావళికి కట్టుబడ నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలని ఆదేశించిన ఎస్పీ.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సదానందం సిఐడి డిఎస్పి రవీందర్ డిఎస్పి రవికుమార్ స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పె క్టర్ శ్రీధర్ సీఐ ములుగు రంజిత్ కుమార్ సి ఐ కమ్యూనికేషన్స్ రోహిత్ ఎస్ ఐ రామకృష్ణ ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రచండ బానుడు... ప్రతాపం చూపిస్తున్న బానుడు

**- నిర్మానుషంగా మారిన ప్రధాన కూడళు**

**తొర్రూర్, మే 11 (పీసీడబ్లు న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో మండుతున్న ఎండలలో ప్రజలు బయటికి రావడానికి భయపడుతున్నారు. పనుల నిమిత్తం ప్రయాణిస్తున్న ప్రయాణికులకు ఎండ వేడిమితో మాడిపోతున్నారు ఎండ వేడిమితో పాటు తీవ్రమైన వడగాల్లలో ప్రజలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. వచ్చే పది రోజుల్లో ఎండ తీవ్రత ఇంకా పెరిగే అవకాశాలు ఉన్నాయని అధికారులు పేర్కొంటున్నారు .ప్రజలు ఎండ వేడి నుండి శరీరంపై పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు చూసి ఇస్తున్నారు. సాధ్యమైనంత వరకు 11 గంటల తర్వాత బయటికి వెళ్లకుండా ఉండేటట్లు చూసుకోవాలని వైద్యులు పేర్కొంటున్నారు .రాష్ట్రంలో ఇప్పటికే ఎండ తీవ్రతతో వడదెబ్బకు కొంతమంది మృత్యువాత పడ్డారు. పెరుగుతున్న ఎండలతో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు కూడా కాలిపోయే అవకాశాలు ఉన్నాయని పరిశీలకు పేర్కొన్నారు. రోడ్లన్నీ నిర్మానుషంగా మారుతున్నాయని ఇదే సమయంలో పార్లమెంట్ ఎన్నికలు రావడంతో నాయకులు ప్రజలు ఎన్నికల ఓట్ల ప్రచారానికి తిరుగుతూ అవస్థలు ఎదుర్కొంటున్నారు. మరో రెండు రోజుల్లో ఎన్నికలు ఉన్న సమయం ఎండ తీవ్రతకు బయటికి రావాలంటే ఓట్ల కోసం అయినా తప్పడం లేదని ప్రజలు వాపోతున్నారు. నాయకులు మాత్రం ఎన్నికల ఓట్లను తప్పనిసరిగా వేయాలని అంటున్నారు. ప్రజలు ఓటు వేసే పోలింగ్ బూతుల వద్ద ఎండ వేడిని తట్టుకునే విధంగా టెంట్ వేసి నీడ కల్పించాలని అలాగే దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. నాయకులు మాత్రం వారి ఓటు కోసమే పోలింగ్ బూతుల వద్దకు తీసుకు వస్తారు కానీ ప్రజలు పడుతున్న బాధలను మాత్రం గమనించారు. అధికారులైన స్పందించి తగిన ఏర్పాట్లు చేయాలని ఓటర్లు కోరుతున్నారు.ఇకనైనా ప్రజలు ప్రభుత్వాలు మేల్కొని పర్యావరణానికి మేలు చేసే చెట్ల పెంపకం నుంచి మొదలుకొని ప్రకృతి విరుద్ధంగా జరిగే అన్ని పనులను ఫస్ట్ పలికితే తప్ప రాను రాను తీవ్రత ఇంకా పెరిగే అవకాశాలు ఉన్నాయని పరిశీలకులు పేర్కొంటున్నారు. తప్పని పరిస్థితిలో ప్రయాణికులు ప్రయాణం చేస్తున్న ప్రధాన కూడా మాత్రం చలివేదిరాళ్లు ఏర్పాటు చేయక వారి వెంట తెచ్చుకున్న మంచినీటిని వేడి కావటంతో




చల్లటి నీరు దొరకక వృద్ధులు చంటి పిల్ల తల్లులు అనేక అవస్థలు పడుతున్నారని పేర్కొంటున్నారు. కొన్ని గ్రామపంచాయతీలలో సర్పంచి లేకపోయినప్పటికీ కార్యదర్శులు లేదా స్వచ్ఛంద సంస్థలు చలివేంద్రాలను ఏర్పాటు ఏర్పాటు చేయాలని ద్విచక్ర వాహ నదారులకు తోపాటు బస్సులో ప్రయాణం చేస్తున్న ప్రయాణికులు కూడా దాహార్తి తీర్చుకోలేని పరిస్థితిలో ఉన్నామని వాపోతున్నారు.

# పోలింగ్ సిబ్బంది మూడవ దశ ర్యాండమైజేషన్ పూర్తి

**- పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**పెద్దపల్లి జిల్లా, మే 11(పిసిడబ్ల్యూ న్యూస్):**జిల్లాలో జరిగే లోక్ సభ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బంది 3వ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు పెద్దపల్లి పార్లమెంటు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఎన్నికల సాధారణ పరిశీలకులు రావీష్ గుప్తా, అదనపు కలెక్టర్ లు జే.అరుణ శ్రీ, జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ లతో కలిసి ఆన్ లైన్ ద్వారా పోలింగ్ సిబ్బంది మూడవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించారు.జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ జిల్లాలో మూడు అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 840 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, మూడవ దశ పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాల వారీగా పోలింగ్ సిబ్బందిని కేటాయించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ లో 260 పోలింగ్ కేంద్రాలకు 306 పోలింగ్ బృందాలు, మంథని అసెంబ్లీ సెగ్మెంట్ లో 290 పోలింగ్ కేంద్రాలకు 339 పోలింగ్ బృందాలు, పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 290 పోలింగ్ కేంద్రాలకు 342 పోలింగ్ బృందాలు అందుబాటులో ఉన్నాయని, 3వ దశ ర్యాండమైజేషన్ లో పోలింగ్ కేంద్రాల వారిగా పోలింగ్




బృందాలను ఆన్ లైన్ సాఫ్ట్ వేర్ వినియోగించుకొని పారదర్శకంగా కేటాయించడం జరిగిందని అన్నారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో 5 మహిళా పోలింగ్ కేంద్రాలు, ఒక యూత్ పోలింగ్ కేంద్రాలు, ఒక దివ్యాంగుల పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో గుర్తించిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలకు మైక్రో అబ్జర్వర్లను కేటాయించడం జరిగిందని అన్నారు.రామగుండం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఉన్న ఒక సమస్యాత్మక లోకేషన్ కు ఇద్దరు మైక్రో అబ్జర్వర్లను, మంథని అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఉన్న 47 సమస్యాత్మక లోకేషన్ లకు 57 మంది మైక్రో అబ్జర్వర్లను, పెద్దపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఉన్న 16 సమస్యాత్మక లోకేషన్ లకు



20 మంది మైక్రో అబ్జర్వర్లను కేటాయించామని అన్నారు. అనంతరం పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో ఉన్న ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్కు జగిత్యాల జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాషా, మంచిర్యాల, చెన్నూరు బెల్లంపల్లి అసెంబ్లీ సెగ్మెంట్లకు మంచిర్యాల జిల్లా కలెక్టర్ బి. సంతోష్ పోలింగ్ బృందాలను, మైక్రో అబ్జర్వర్లను ఆన్లైన్లో ద్వారా పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల పరిశీలకులు రావిష్ గుప్త ఆధ్వర్యంలో కేటాయించారు.ఈ ర్యాండమైజేషన్ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి హనుమా నాయక్, డి.ఈ.ఓ. మాధవి, కలెక్టరేట్ ఏ.ఓ. శ్రీనివాస్, డి.టి. ప్రవీణ్, ఈ.డి.ఎం. కవిత, ఎన్.ఐ.సి. సిబ్బంది అజీమ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల బాధతో రైతు ఆత్మహత్య...

**టేకుమట్ల, మే 11(పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలో సుబ్బక్క పల్లి గ్రామానికి చెందిన మాదారపు భాస్కరరావు (44) అప్పుల బాధతో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది.శనివారం గ్రామస్తులు స్థానిక ఎస్ ఐ గోగికారి ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం భాస్కర్ రావు గత కొన్ని సంవత్సరాలుగా తనకున్న మూడెకరాల వ్యవసాయ భూముల వ్యవసాయం చేస్తూ జీవిస్తున్నాడని, వ్యవసాయంలో సరియైన పంట దిగుబడి రాక పెట్టుబడి కోసం 15 లక్షల అప్పుల పాలు అయ్యాడని, తనకున్న వ్యవసాయ భూములలో ఒక ఎకరం నాలుగు లక్షల రూపాయలకు అమ్ముకున్నాడని,మిగతా అప్పులు ఎలా తీర్చాలో అనే బెంగతో హైదరాబాద్ కెళ్ళి ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తూ ఉండేవాడని, ఇటీవల తన స్వగ్రామమైన సుబ్బక్కపల్లికి వచ్చి తిరుగు ప్రయాణం 10 మే 2024( శుక్రవారం) రోజున హైదరాబాదుకు వెళు తున్నాను అని చెప్పి ఇంటి వద్ద నుంచి వెళ్ళిపోయాడని,మరుసటి రోజు 11 మే 2024 (శనివారం) తన వ్యవసాయ భూమి వద్ద



మద్యం సేవించి తర్వాత పురుగుల మందు తాగి చనిపోయాడని, అటుగా వెళుతున్న గొర్రెల కాపరులు చూసి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు.విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు మాదారపు భాస్కరరావు చేను వద్దకు వెళ్లి చూడగా చనిపోయి ఉన్నాడని కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడి తల్లి మాదారపు వినోద ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు టేకుమట్ల ఎస్ఐ గోగి కారి ప్రసాద్ తెలిపారు.కాగా మృతుడికి భార్య రమాదేవి,కుమారుడు వాసుదేవరావు ఉన్నారు. మాదారపు భాస్కరరావు మృతితో సుబ్బక్క పల్లి గ్రామంలో బంధువులు స్నేహితుల రోదనలతో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# బిజెపి ఎంపీ అభ్యర్థి ఆరూరి రమేష్ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, హుజురాబాద్ నియోజకవర్గం ప్రబారి డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి**





**సంగెం, మే 11 (పీసీడబ్ల్యూ న్యూస్):** జరగబోయే వరంగల్ పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి ఎంపీ అభ్యర్థి ఆరూరి రమేష్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని శనివారం సంగెం మండలం గవిచర్ల గ్రామంలోని ఉపాధి హామీ పథకం పనుల వద్ద ఉపాధి కూలీలను కలిసి గత 10 సంవత్సరాలుగా బిజెపి ప్రభుత్వం చేసినటువంటి అభివృద్ధి కార్యక్రమాలను సంక్షేమ పథకాలను వివరిస్తూ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేయవలసిందిగా ఓట రు మహాశయులను డాక్టర్ విజయ చందర్ రెడ్డి కోరారు. మం డల అధ్యక్షులు బుట్టి కుమారస్వామి, కూస కర్ణాకర్, కీసర వీర య్య ,భూక్య వెంకన్న, ఎల్ల గౌడ్ రంగరాజు కృష్ణ, ఎండి రహ మతుల్లా, హనుమకొండ యాకూబ్,చిర్రా బాబు, చిర్ర శీను, కా గితాలసాయికుమార్బిజెపినాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భద్రత కోసం, దేశ సర్వతోముఖాభివృద్ధికి మోదీని గెలిపించాలి



**హనుమకొండ ప్రతినిధి, మే 11 (పీసీడబ్ల్యూ న్యూస్):** దేశ భద్రత కోసం, సర్వతోముఖాభివృద్ధికి మోదీ మూడోసారి ప్రధాని కావాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ అన్నారు. శనివారం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ.. దేశ భద్రత కోసం మోదీ నీ గెలిపించాలి. వరంగల్ అభివృద్ధి కోసం కుల, మత అతీతంగా బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేష్ నీ గెలిపించాలి. వరంగల్ రూపురేకలు మార్చడానికి బీజేపీ అభ్యర్థి రమేష్ తో కలిసి నేను కృషి చేస్తాను. మా స్వగ్రామం న్యూ శ్యాయంపేటకు నిధులను నేను ముగ్గురు ముఖ్యమంత్రులతో మాట్లాడి తెపించాను. కెసిఆర్ నాకు కనీసం అపాయింట్మెంట్ కూడా ఇవ్వలేదు దిగిపోయేవరకు గుండు సుధారాణి, వినయ్ భాస్కర్ ముందు ఒక ప్రతిపాదన పెట్టాను. వరంగల్ నీ పర్యటక కేంద్రం గా మార్చడానికి మీరు ప్రతీ పదాన పంపిస్తే నేను నావంతు కృషి చేస్తా అని తెలియజేయటం జరిగింది.. 100 కోట్ల నిధులు కిషన్ రెడ్డి గారితో మాట్లాడి నావంతు కృషి చేస్తాను అని చెప్పను.. కానీ ఏలాంటి ప్రాతిపదనా చేయలేదు వాళ్లు. నరేంద్ర మోడీ గారిని మూడోసారి ప్రధాని గా గెలిపించాలని కోరుకుంటున్నాను. కడియం శ్రీహరి శీల పరీక్ష చేసుకోవాలని రేవంత్ రెడ్డి అన్నారు.కడియం శ్రీహరి నిజమైనా ఎస్సీ కాదు అని రేవంత్ రెడ్డి అన్నారు. నకిలీ ఎస్సీ లను గెలిపించారాదు అని నేను ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను. కోట్ల రూపాయలు వెచ్చించి నామీద నిందలు , ప్రెస్ మీట్ లు నిర్వహిస్తున్నారు. నాకే రాజకీయల మీద ఆసక్తి ఉంటే కేంద్రం మంత్రి అయ్యోవాడిని. జాతి ప్రయోజనాల కోసమే నేను ఏలాంటి పదువులు ఆశించ లేదు. మాదిగ బిడ్డలకు ఒకటే విజ్ఞప్తి చేస్తున్న నకిలీ మాదిగలని గెలిపించవద్దని, మోడీ నేతృత్వంలోని వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి ఆరు రమేష్ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మంద కుమార్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గద్దల సుకుమార్ మాదిగ, రాష్ట్ర, జిల్లా నేతలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఓటరు నిర్భయంగా, స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

- ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి
- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలు
- ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్



**మహబూబాద్ జిల్లా, మే 11(పిసిడబ్ల్యూ న్యూస్):** పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి ఈ నెల 13 న జరుగనున్న పోలింగ్ లో ప్రతి ఓటరు పాలుపంచుకుని స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ అన్నారు. ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా మహబూబాబాద్ జిల్లా పరిధిలో 3000 పైచిలుకు మందితో అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద భద్రత ఏర్పాటు చేస్తున్నామని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద సాయుధ బలగాలను మోహరిస్తామన్నారు. ఇప్పటికే స్థానిక పోలీసు సిబ్బంది, శిక్షణ పొందుతున్న ట్రైనీ సిబ్బందితో పాటు కంపెనీల కేంద్ర బలగాలు, ఇతర బలగాలు భద్రతా కోసం విధుల్లో పాల్గొంటున్నాయని అన్నారు. జిల్లా నుండి 750 పోలీస్ సిబ్బంది ఎన్నికల బందోబస్తులో పాల్గొంటారని వివరించారు. ఎన్నికల నియమావళి అమలును పక్కాగా పరిశీలించేందుకు 18 %ు=ు%, 95 మొబైల్ పార్టీ బృందాలను ఏర్పాటు చేశామని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నాటి నుండి ఇప్పటి వరకు పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలో రూ. 8,709,840/- నగదు, రూ 9,11,8107,/- విలువ చేసే మద్యం, రూ.11,04,150/- విలువ చేసే గంజాయి స్వాధీనం చేసుకోవడం జరిగిందని వివరించారు. 18 తుపాకులను డిపాజిట్ చేశారని, మిగితావి బ్యాంకుల భద్రతా సిబ్బందికి మినహాయింపు ఇవ్వడం జరిగిందన్నారు. కాగా, పోలింగ్ ను పురస్కరించుకుని ప్రతి ఒక్కరూ ఎన్నికల సంఘం నిబంధనలను పాటించాలని, శనివారం సాయంత్రం 6 గంటల అనంతరం బహిరంగ ప్రచారం నిషేధమని స్పష్టం చేశారు. బల్క్ ఎస్ఎంఎస్ లు, వాయిస్ మెస్సేజ్ లు, రికార్డెడ్ వాయిస్ లు పంపడం, బాణాసంచా కాల్చడం నిషేధమని, స్థానికేతరులు తమతమ ప్రాంతాలకు వెళ్లిపోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ సిబ్బంది, ఓటర్లు మినహా ఇతరులెవరూ లోనికి వెళ్లకూడదని, అభ్యర్థులు, ఏజెంట్లు కూడా నిబంధనలను పాటించాలని, సెల్ ఫోన్లు లోనికి అనుమతించబడవని సూచించారు. అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. జిల్లాలో శాంతిభద్రతలకు సంబందించి ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా తేది 11.05.2024 సాయంత్రం 6:00 గంటల నుండి తేది 14.05.2024 సాయంత్రం 6:00 గంటల వరకు జిల్లాలో 144 సి ఆర్ పి సి సెక్షన్ అమలులో ఉంటుంది కావున జిల్లాలో ఎవరు కూడా నలుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుంపులు గుంపులుగా తిరగవద్దు, జిల్లాలో బహిరంగ సభలు, ర్యాలీలు నిషేధం ఉంటుందని అన్నారు.ఈరోజు సాయంత్రం 4 గంటల నుండి గార్ల బయ్యారం, కొత్తగూడ, గంగారాం ప్రాంతాలలో మద్యం షాపులు మూసివేయడం జరుగుతుంది. ఇతర మండలాలలో సాయంత్రం 6 గంటల నుండి మూసివేయడం జరుగుతుంది.పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ రోజున ఎవ్వరు కూడా పోలింగ్ కేంద్రాల చుట్టూ గుమికూడి ఉండవద్దు, పోలింగ్ స్టేషన్ దగ్గరలో ఉన్న 100 మీటర్స్ లైన్స్ దాటి ఎవ్వరు లోపలికి రావద్దు. కావున జిల్లాలో ప్రజలు ఇట్టి విషయం పైన దృష్టి సారించి పోలీస్ అధికారులకు,సిబ్బందికి సహకరించాలని, ఎవరైనా ఈ నియమ నిబంధనలను పాటించకుండా ఇబ్బందులకు గురిచేస్తే వారిపైన, అలాగే నియోజక వర్గం కానీ ప్రజలు కానీ మొదలైన వారు ఉండకూడదని అలా ఉన్న వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఎవరైనా ఎన్నికల సమయంలో ఓటర్లను ప్రలోబాలకు గురి చేస్తే అలా గురి చేస్తున్నారని సమాచారం తెలిస్తే వెంటనే సీవిజిల్ ఆప్ లో కానీ,డయల్ 100 కి కానీ దగ్గరలోని పోలీస్ స్టేషన్ వారికి కానీ సమాచారం ఇవ్వాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు. కావున ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్పీ ప్రజలను కోరారు.

# బయ్యారంకు ఉక్కును కేంద్ర ప్రభుత్వ రంగ ఉక్కు పరిశ్రమగా తీసుకురాకుంటే రాళ్లతో కొట్టండి

- ఎంపి అభ్యర్థి బలరాం నాయక్ - బయ్యారం పెద్ద చెరువు బ్యాలెన్స్ రిజర్వాయర్ చేసే బాధ్యత మాది





**బయ్యారం, మే 11(పిసిడబ్ల్యూ న్యూస్):** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ గెలుపును కాంక్షిస్తూ ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆద్వర్యంలో బైక్ ర్యాలీ రామాలయం నుండి బయ్యారం పురవీరుదుల గుండా నుండి భద్రాద్రి-మహబూబాబాద్ జాతీయ రహదారి వరకు నిర్వహించారు. అనంతరం బస్టాండ్ సెంటర్ లో కార్నర్ మీటింగ్ లో బలరాం నాయక్ మాట్లాడుతూ హస్తం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో తనను గెలిపించాలని కొరారు.,కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో కి వస్తే కేంద్ర ప్రభుత్వ రంగ ఉక్కు పరిశ్రమ ఏర్పాటు తద్యమని,ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయకపోతే నన్ను రాళ్లతో కొట్టండని భావోద్వేగంతో ప్రసంగిస్తూ ఓటర్లను తనకు ఓటు వెయ్యాలని పిలుపునిచ్చారు.బయ్యారం పెద్ద చెరువును, కాలువలను అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ బలరాం నాయక్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించి పార్లమెంటుకు పంపాలని , కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం కాయమని అన్నారు.బిజెపి మోసపూరిత మాటలు నమ్మవద్దని పిలుపునిచ్చారు. వామపక్ష పార్టీలు కాంగ్రెస్ పార్టీ కి మద్దతు పలుకడం పై మండల పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మూలమధూకర్ రెడ్డి మాట్లాడుతూ బయ్యారం పెద్ద చెరువు,తులారం ప్రాజెక్టు కాలువల మారమ్మతులు చేపించే బాధ్యత మాదని అన్నారు.కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి నీ గెలిపిస్తే బలరాం నాయక్ కేంద్ర మంత్రి అయ్యే అవకాశం ఉందని ప్రజలంతా ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని ప్రజలను కోరారు. ఇండియన్ కూటమి అధికారం లోకి రాగానే ప్రతి మహిళా అకౌంట్ లో లక్ష రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చారు.అదే విదంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందని ప్రజలందరికి ఫ్రీ కరెంట్,గ్యాస్ సబ్సిడీ కూడా రాబోయే రోజులలో పూర్తిస్థాయిలో ఇస్తామని రైతు బందు, మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కూడా మన కాంగ్రెస్ ప్రభుత్వం కల్పిస్తుందని తెలిపారు. అదే విదంగా 13 వ తేదీన ప్రజలు పెద్ద ఎత్తున ఎన్నికలలో పాల్గొని బలరాం నాయక్కి అత్యధిక మెజార్టీ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రజాస్వామ్య యుతంగా ఎన్నికల కోసం మండల కేంద్రంలో కేంద్ర బలగాలతో పోలీసుల కవాతు


- ప్రతి పౌరుడు ఎన్నికల నియమావళికి లోబడి నడుచుకోవాలి: ట్రైని ఐపీఎస్ పండరి చేతన్





**బయ్యారం, మే 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** మండలంలో మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో డెమొక్రటిక్ ఎలక్షన్స్ నిర్వహించేందుకు అలాగే ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించు కునేందుకు వీలు కల్పించడంతో పాటు వారిలో మనోధైర్యం నింపడం కోసం బయ్యారం ఎస్ హెచ్ ఓ(ఐ.పి.ఎస్) పండరి చేతన్ ఆధ్వర్యంలో శనివారం కేంద్ర బలగాలు,స్థానిక పోలీసులతో కలిసి ఆయన ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఐ.పి.ఎస్ పండరి చేతన్ మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు ప్రజలంతా సహకరించాలని తెలిపారు.పార్లమెంట్ ఎన్నికల్లో శాంతి భద్రతల పరిరక్షణ కోసం, ఎన్నికల నియమావళి పట్ల పౌరులకు అవగాహన కల్పించడం కోసం ఫ్లాగ్ మార్చ్, ఏరియా డామినేషన్ కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు.సీఐ రవి కుమార్ మాట్లాడుతూ ప్రతి పౌరుడు ఎన్నికల నియమాలకు లోబడి నడుచుకోవాలని, బాధ్యతగా,స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని కోరారు.అలాగే ఎవరైనా ఓటర్లను ప్రలోభ పెడితే ఎంతటి వారి పై నైనా చట్ట పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఎవరైనా ఓటర్లను భయ భ్రాంతులకు గురిచేసినా,ప్రలోభ పెట్టినా స్థానిక పోలీస్ స్టేషన్లో ధైర్యంగా ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు.బయ్యారం ఎస్ఐ మౌలానా మాట్లాడుతూ ప్రజాస్వామ్యం పట్ల బాధ్యతతో ప్రణాళిక బద్ధంగా ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.ఈ సందర్భంగా కేంద్ర బలగాలు బయ్యారం మండల వ్యాప్తంగా కవాతు నిర్వహిస్తున్నట్లు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గార్ల ఎస్ ఐ జినత్ కుమార్,ఏఎస్ఐ లు హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్,కేంద్ర బలగాలతో పోలీసులు కవాతు నిర్వహించారు.

## భూపాలపల్లి జిల్లా పోలింగ్ కేంద్రంలో సీసీ కెమెరా మాయం



**గణపురం,మే 11(పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండల కేంద్రంలోని జడ్పీ పాఠశాలలో ఏర్పాటు చేసిన 147 పోలింగ్ కేంద్రంలో సీసీ కెమెరా మాయమైంది. మరో 24 గంటల్లో పార్లమెంట్ ఎన్నికలు జరగనుండగా, సీసీ కెమెరా మాయమవడంతో అధికారులు తర్జనభజన పడుతున్నారు. 147వ పోలింగ్ కేంద్రంలోని రూమ్‌లో తలుపు పక్కన రెండు రోజుల క్రితం అధికారులు సీసీ కెమెరాను ఏర్పాటు చేశారు. వేసిన తాళం వేసినట్లే ఉండగా సీసీ కెమెరా మాత్రం మాయమవ్వడం అధికారులకు అంతుపట్టడం లేదు. ఈ ఘటనపై ఎస్పైకి అధికారులు ఫోన్ ద్వారా సమాచారం అందజేశారు.


## ఎన్నికల తర్వాత రాష్ట్రంలో పెను మార్పులు రాబోతున్నాయి : పోచారం



**బాన్సువాడ,మే 11(పిసిడబ్ల్యూ న్యూస్):** దేశంలో వచ్చేది సంకీర్ణ ప్రభుత్వమేనని మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి తెలిపారు. బీజేపీకి 200 సీట్లు కూడా రావని అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు 10-12 సీట్లు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల తర్వాత రాష్ట్రంలో రాజకీయ సమీకరణాలు ఊహించని విధంగా మారిపోతాయని పేర్కొన్నారు. బాన్సువాడలో పోచారం మాట్లాడుతూ.. తెలంగాణకు సహకరించని బీజేపీ నాయకులు ఏ ముఖం పెట్టుకుని ఓట్లను అడుగుతున్నారని ప్రశ్నించారు. పేదలకు మేలు చేయని మోదీ ప్రభుత్వం.. అంబానీ, అదానీలకు రూ.15 లక్షల కోట్లు మాఫీ చేసిందని విమర్శించారు. బీజేపీ మత విద్వేషాలతో యువతను రెచ్చగొట్టే కార్యక్రమాలు చేపడుతుందని ఆగ్రహం వ్యక్తంచేశారు. అయోధ్య రామమందిరం తప్ప బీజేపీకి ఏ ఎజెండా లేదన్నారు. పదేండ్ల క్రితం గద్దెనెక్కిన మోదీ చేసిందేమీ లేకపోగా, మరోసారి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేసేందుకు సిద్దంగా ఉన్నారని పోచారం తెలిపారు. అలాగే, రాజ్యాంగాన్ని సైతం తిరగ రాస్తామని బీజేపీ నేతలు చెప్పడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ మొదటి స్థానంలో నిలుస్తుందని పోచారం స్పష్టం చేశారు. బీజేపీకి రెండో స్థానం, కాంగ్రెస్‌కు మూడో స్థానమే దక్కుతుందన్నారు. ఈ విషయం కాంగ్రెస్ చేయించిన సర్వేలోనే తేలిందని చెప్పారు. ఆరు గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు. హామీలు నెరవేర్చకుండా కేసీఆర్, బీఆర్ఎస్‌ను తిట్టి పబ్బం గడుపుకుంటున్నారని విమర్శించారు. మార్పు కోరుకున్న ప్రజలు ఇప్పుడిప్పుడే వాస్తవాలు తెలుసుకుంటున్నారని, కేసీఆర్ పాలనే బాగుండేదని గుర్తు చేసుకుంటున్నారన్నారు.

## ఎంపీ నవనీత్ కౌర్ రాణాపై మరో కేసు నమోదు

**హైదరాబాద్,మే 11(పిసిడబ్ల్యూ న్యూస్):** మహారాష్ట్ర అమరావతి ఎంపీ, సినీ నటి, బీజేపీ స్టార్ క్యాంపెయిన్ నవనీత్ కౌర్ రాణాపై తాజాగా మరో కేసు నమోదైంది. ఇటీవల ఎన్నికల ప్రచారంలో హైదరాబాద్ ఎంపీ ఒవైసీ సోదరులపై రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. హైదరాబాద్ యాకత్‌పురా అసెంబ్లీ సెగ్మెంట్ ఫ్లయింగ్ స్క్వాడ్ టీం ఇన్‌చార్జి రాకేశ్ ఫిర్యాదు మేరకు సైదాబాద్ పోలీసులు క్రిమినల్ కేసు నమోదు చేశారు. ఈ నెల 8న లక్ష్మి గార్డెన్స్‌లో జరిగిన సమావేశంలో ఆమె రొచ్చగొట్టే వ్యాఖ్యలు చేసినట్లు పేర్కొన్నారు. అయితే 2012లో అక్బరుద్దీన్ చేసిన వ్యాఖ్యలను నవనీత్ గుర్తు చేశారు. 'వారికి 15 నిమిషాలేమో.. పోలీసులు తప్పుకుంటే అదే తమకు 15 సెకన్లు చాలు. తాము తలుచుకుంటే ఎక్కడికిపోతారో తెలియదు' అంటూ వ్యాఖ్యలు చేశారు.



## పోలింగ్‌కు భారీగా భద్రతా ఏర్పాట్లు చేశాం : డీజీపీ రవిగుప్తా



**హైదరాబాద్,మే 11(పిసిడబ్ల్యూ న్యూస్):** పార్లమెంట్ ఎన్నికల పోలింగ్‌కు భారీగా భద్రతా ఏర్పాట్లు చేసినట్లు డీజీపీ రవిగుప్తా తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారం ముగిసింది. సోమవారం రాష్ట్రంలో 17 లోక్‌సభ స్థానాలు, కంటోన్మెంట్ అసెంబ్లీ స్థానానికి పోలింగ్ ఎన్నిక జరుగనున్నది. ఈ నెల 13న రాష్ట్రవ్యాప్తంగా 35,809 కేంద్రాల్లో పోలింగ్ 106 అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో సాయంత్రం 6 వరకు పోలింగ్ కొనసాగుతుంది. 13 సమస్యాత్మక సెగ్మెంట్లలో సాయంత్రం 4 వరకు పోలింగ్ జరుగనున్నది. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ.. ఎన్నికల విధుల్లో 73,414 మంది సివిల్ పోలీసులను నియమించినట్లు తెలిపారు.ఎన్నికల విధుల్లో 500 తెలంగాణ స్పెషల్ విభాగం పోలీసులు పాల్గొంటారన్నారు. ఎన్నికలకు 164 కేంద్ర బృందాలతో బందోబస్తు ఉంటుందన్నారు. తమిళనాడు నుంచి మూడు స్పెషల్ ఆర్మ్‌డ్ బృందాలు, బందోబస్తుకు ఇతర రాష్ట్రాల నుంచి 7వేల మంది హోంగార్డులను మోహరించినట్లు తెలిపారు. ఎన్నికల విధుల్లో 2,088 మంది మంది ఇతరశాఖల సిబ్బంది పాల్గొంటారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా భద్రత, తనిఖీ నెట్‌వర్క్ ఏర్పాటు చేశామని.. నెట్‌వర్క్‌లో 482 ఫిక్స్‌డ్ స్టాటిక్ టీమ్‌లు, 462 స్టాటిక్ సర్వెలెన్స్ టీంలు మోహరించినట్లు తెలిపారు. రాష్ట్రంలో 89 అంతరాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టులు, రాష్ట్రంలో 127 అంతర్ జిల్లా చెక్‌పోస్టులు ఏర్పాటులు, డీజీపీ కార్యాలయంలో కేంద్రీకృత కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు.రాష్ట్రవ్యాప్తంగా 144 సెక్షన్ అమలులోకి వచ్చిందన్నారు.

## అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ గెలవాలి : రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,మే 11(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ లోక్ సభ ఎన్నికల ప్రచారం చివరిరోజు సీఎం రేవంత్ రెడ్డి పలు చోట్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల తరఫున ప్రచారం చేశారు. మొదట మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా రోడ్ షోలో పాల్గొన్నారు. అనంతరం వికారాబాద్ జిల్లా తాండూరులో ప్రియాంక గాంధీతో పాటు భారీ బహిరంగ సభలో పాల్గొని చేవెళ్ల ఎంపీ అభ్యర్థిని గెలిపించి పార్లమెంట్ కు పంపించాలని కోరారు.నీలం మధుకు మద్దతుగా పటాన్ చెరులో నిర్వహించిన కార్నర్ షోలో రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. బీజేపీది విభజించు, పాలించు సిద్దాంతం అని, అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ కు ఓటు వేయాలని కోరారు. హిందూ, ముస్లింల మధ్య చిచ్చు రాజేసి రాజకీయాలు చేసి, బీజేపీ సీట్లు నెగ్గే ప్రయత్నం చేస్తుందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. పటాన్ చెరు మినీ ఇండియా లాంటిదని, ఎన్నో రాష్ట్రాల నుంచి ఇక్కడికి వచ్చి నివసిస్తున్నారని చెప్పారు. పటాన్ చెరు ప్రాంతానికి గోదావరి జలాలు రావాలన్నా, మెట్రో రైలు రావాలన్నా కాంగ్రెస్ అధికారంలోకి రావాలన్నారు.రిజర్వేషన్లు తొలగిస్తామని బీజేపీ అగ్రనేతలు చెబుతున్నారని, రాజ్యాంగాన్ని సైతం మార్చే యోచనలో బీజేపీ ఉందని ఆరోపించారు. యువతకు ఉద్యోగాలు రావాలన్నా, ఉపాధి అవకాశాలు పెరగాలంటే కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షా రాష్ట్రానికి వచ్చినా కొత్త ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వకపోగా, ఓట్లు కొల్లగొట్టే ప్రయత్నం మాత్రం చేశారని విమర్శించారు.

### కేంద్రం నిర్లక్ష్యంతో రంగారెడ్డి జిల్లా వెనుకబడింది..

వికారాబాద్ జిల్లా తాండూరులో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన జనజాతర సభలో కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీతో కలిసి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. పాలమూరు రంగారెడ్డిని చేపట్టింది కాంగ్రెస్ పార్టీ అని, కానీ ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును బీఆర్ఎస్ పార్టీ నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. ఎన్నిసార్లు అడిగినా పాలమూరు ప్జాజెక్టుకు కేంద్రంలోని బీజేపీ సర్కార్ జాతీయ హోదా ఇవ్వలేదని ఆరోపించారు. కాంగ్రెస్ అభ్యర్థులు గెలిస్తేనే ప్రాజెక్టులకు జాతీయ హోదా, రాష్ట్రానికి నిధులు వస్తాయని అన్నారు. చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డికి ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించిపార్లమెంట్‌కు పంపించాలని ప్రజలను రేవంత్ రెడ్డి కోరారు.



# మతతత్వ శక్తులను ఓడిద్దాం లౌకిక శక్తులను గెలిపిద్దాం: సిసిఏ ప్రతినిధులు

**ఖమ్మం, మే 11 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** భారత రాజ్యాంగం పరిరక్షించ బడాలంటే దేశంలో ప్రస్తుతం జరుగుతున్న లోక్ సభ ఎన్నికల్లో మోడీ సారధ్యంలోని బీజేపీ ప్రభుత్వాన్ని ఓడించాలని ప్రత్యామ్నాయ పౌర సమూహం (సిసిఏ) సంస్థ ప్రతినిధులు డా. గోపీనాథ్ , డా.వై.రవీంద్రనాథ్ , రవిమారుత్ , స్పర్శ భాస్కర్ , మనోహర్ రాజు లు స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో అన్నారు . ప్రస్తుత ఎన్నికలలో నియంతృత్వ , మతతత్వ శక్తులను ఓడించి రాజ్యాంగ రక్షణ కు పాటుపడే లౌకిక శక్తులను గెలిపించాల్సిన అవసరం ఉందని వారు తెలిపారు . ఈ చారిత్రక కర్తవ్యం నేడు అందరి మీద ఉందని అన్నారు . ప్రస్తుత కేంద్రం గత పదేళ్లలో ప్రజలకు చేసిన అభివృద్ధి ఏమీ లేదని , ఇచ్చిన హామీలు నెరవేర్చకుండానే మరోసారి అధికారంలోకి రావడానికి ప్రయత్నం చేస్తుందని అన్నారు . ప్రజలకిచ్చిన 15 లక్షల రూపాయల నగదు జమ , రెండు కోట్ల ఉద్యోగాల కల్పన , రైతుల ఆదాయం రెట్టింపు వంటి ప్రజా సమస్యలను బీజేపీ పరిష్కరించలేదని తెలిపారు . రైతులు , కార్మికులు , ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోసం ఆందోళనలు చేస్తే పాశవికంగా బీజేపీ ప్రభుత్వం అణిచి వేసిందని వారు అన్నారు . ప్రభుత్వ రంగ




సంస్థలను కార్పొరేట్ వ్యాపారవేత్తలకే అమ్మారని , తద్వారా దేశంలో ఉన్న నిరుద్యోగులకు ఉద్యోగాలు లేకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు . పదేళ్ల లోనే 105 లక్షల కోట్ల అప్పులు చేసి దేశ ప్రజలను రుణగ్రాస్తులుగా మార్చారని తెలిపారు . ఈ ప్రభుత్వం తిరిగి ఎన్నిక అయితే ప్రజలను మతాల పేరు , మీద కులాల పేరు మీద విభజించి విద్వేషాలు నింపి అశాంతికి గురి చేస్తుందని అన్నారు . బీజేపీ విధానాలను ఎవరైనా ప్రశ్నిస్తే వారి పైన ఉపా లాంటి నియంతృత్వ చట్టాలను ప్రయోగిస్తున్నారని , ప్రతిపక్ష నాయకులు , ప్రజాస్వామికవాదులను జైళ్ళకు పంపిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు . ప్రొఫెసర్ సాయిబాబా , స్టాన్ స్వామి , ప్రభీర్ పురా?యస్థ లాంటి దేశం గర్వించదగిన మేధావులను సైతం బీజేపీ ప్రభుత్వం జైళ్లలో నిర్బందించడం దారుణమని అన్నారు . ఈ పది సంవత్సరాల కాలంలో బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ మౌలిక భావనలపైన తీవ్రమైన దాడి చేసిందని , రాజ్యాంగ స్వరూపాన్నే మార్చే సాహసం చేసిందని వాపోయారు. అందుకే రాజ్యాంగ రక్షణకు పాటు పడే లౌకిక ప్రజాస్వామిక శక్తులను, పార్టీలను ఈ ఎన్నికలలో గెలిపించాలాని ప్రజలకు పిలుపునిచ్చారు. అందులో భాగంగానే బీజేపీ పార్టీని, దానికి సహకరించే ఇతర పార్టీలను ఈ ఎన్నికలలో ఓడించాలని వారు కోరారు. ఇదే సందర్భంలో ఇండియా కూటమి అభ్యర్థులకు ఓటు వేసి ప్రజలు ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం చిత్రా రవి , దేవిరెడ్డి విజయ్, బండారు రమేష్ లు పాల్గొన్నారు.

# పోరాటాలు , ఉద్యమాలతోనే సామాజిక న్యాయం

## ప్రొఫెసర్ ప్రభంజన యాదవ్, డాక్టర్ అయేషా సుల్తానా

**ఖమ్మం, మే 11 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** ఆర్థిక రాజకీయ సామాజిక రంగాలలో అభివృద్ధి చెందటమే కాకుండా పలు పోరాటాలు ఉద్యమాల ద్వారా మాత్రమే సామాజిక న్యాయం సాధించగలరని , తద్వారా తమ సాధికారత నూ పిలుపుకోగలరని ముఖ్య అతిథులుగా హాజరైన ప్రొఫెసర్ , సోషల్ జస్టిస్ జేఏసీ చైర్మన్ ప్రభంజన యాదవ్ , జాతీయ మానవ హక్కులు , న్యాయ కమిషన్ సభ్యు రాలు , జమాతే ఇస్లామీ హింద్ నెంబర్ డాక్టర్ ఆయేషా సుల్తానా అన్నారు . శనివారం ఖమ్మంలోని హొటల్ శ్రీధర్ కాన్ఫరెన్స్ హాల్లో వీర నారి మణుల ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన " సామాజిక న్యాయ సాధనలో మహిళల పాత్ర " అంశంపై సదస్సు లో వారు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు . ప్రొఫెసర్ ప్రభంజన యాదవ్ మాట్లాడుతూ ఆర్యుల రాకతోనే భారత ఉపఖండంలోని మహిళల విలువలు తగ్గి అసమానతలకు గురయరని తెలిపారు . ఇందులో ఆర్య బ్రాహ్మణుల పాత్ర కీలక మన్నారు . ఆర్యుల కన్నా ముందు భారత ఉపఖండంలో మాతృ స్వామిక వ్యవస్థ ఉందని , ఆనాడు మహిళా సాధికారత ఉచ్చ దశ ఉండేదని తెలిపారు . నేటి అసమానతలు చేదించి , మహిళలు తిరిగి తమ సాధికారత నిలుపు కోవాలంటే , సామాజిక న్యాయం సాధించాలంటే పోరాటాలు , ఉద్యమాలు చేయాలని , అందుకు తమ ఇంటినుంచి మొదటి అడుగులు వేయాలని పిలుపు ఇచ్చారు . మరో ముఖ్య అతిథి డాక్టర్ ఆయేషా సుల్తానా మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికలలో మహిళలు అధిక సంఖ్యలో తమ ఓటు హక్కును వినిగించుకోవాలని పిలుపునిచ్చారు . సామాజిక న్యాయం కల్పనలో ఓటు హక్కు కూడా ఒక ముఖ్యమైన భాగం అన్నారు . విద్య ఉపాధి హార్దిక సామాజిక రంగాలలో మహిళల భాగస్వామ్యం పెరిగితే , సామాజిక న్యాయం తో పాటు మహిళా సాధికారత సాధ్యమన్నారు . దేశ సమైక్యత , సమగ్రత , మన రాజ్యాంగం , లౌకికత కాపాడే ప్రగతిశీల , ప్రజాస్వామ్య శక్తులకు , వాదులకు ఓటు వేయాల్సిన అవసరం ఉందన్నారు . వీర నారీమణుల ఆశయ సాధన సమితి గౌరవ అధ్యక్షురాలు షేక్ నజీమా అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ కె వి.కృష్ణారావు , రిటైర్ సీఐ నాగయ్య లు ప్రసంగించగా సమితి అధ్యక్షురాలు భుఖ్య ఉపేంద్ర బాయి , సమితి నాయకులు




జ్యోతి కృష్ణవేణి, అల్లూరి నాగలక్ష్మి , త్రివేణి, ఉష, పావని, శృతి , దినకుమారి , ధనలక్ష్మి, కల్పన, స్వరూప రాణి, లలిత, ఝాన్సీ, రాణి, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక నాయకులు బానోతు బద్రునాయక్, నాయకులు జగదీష్ , విజయ్ కుమార్ , రవీందర్ నాయక్ ,వీరన్న నాయక్, అనిల్ నాయక్, పాషా , సురేష్ శ్రీను , రమేష్ , రాంబాబు తదితరులు పాల్గొన్నారు.


# ఏజెన్సీ ఏరియాలో ప్రధాన పార్టీల రిజర్వేషన్ రగడ...!

**- పార్లమెంట్లో పట్టం ఎవరికో...?**

**మహబూబాబాద్,మే 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ పార్లమెంటు పరిధిలో ఏడు నియోజక వర్గాలున్నాయి.ఇల్లెందు, డోర్నకల్,భద్రాద్రి, మహబూబాబాద్,ములుగు పినపాక,నర్సంపేట ఉన్నాయి.వీటిలో సుమారుగా 14 లక్షల 76 వేల ఓటర్లు ఉన్నారు.గిరిజనులు 40 శాతం ఓటర్లు ఉండగా,గిరిజనేతరుల 60 శాతం వరకు ఈ ప్రాంతంలో అనేక సంవత్సరాలుగా జీవిస్తున్నారు.17 వ, లోక్ సభ ఎన్నికలు నేపథ్యంలో ప్రధాన పార్టీలు కాంగ్రెస్ , బిజెపి ల మధ్య ఎన్నికల ప్రచారంలో రిజర్వేషన్ రగడ ప్రజలలో చర్చనీయాంశం గా మారింది.బిజెపి జాతీయ నాయకులు అమిత్ షా రిజర్వేషన్ తొలగిస్తాం అన్నారని,దీనిపై కౌంటర్ గా కాంగ్రెస్ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ,సిఎం రేవంత్ రెడ్డి తదితర నాయకులు రిజర్వేషన్ లపై ఒకరిపై ఒకరు ఆరోపణల పర్వం సోషల్ మీడియాలో,ఎలక్ట్రానిక్ మీడియాలో రావడంతో ఏజెన్సీ మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం కావడంతో రిజర్వేషన్ తొలగింపు,కొనసాగింపు స్థానిక నియోజకవర్గ ప్రజలలో చర్చనీయాంశం గా మారింది.రిజర్వేషన్ యథావిధిగా ఉండటం వలన ఈ ప్రాంత గిరిజనేతరులు అనేక ఇబ్బందుల మధ్య జీవనం కొనసాగిస్తున్నారు.

### ఏజెన్సీ చట్టం ప్రజాభిప్రాయం ప్రకారం జరిగిందా...?

1969 సం,,లో అప్పటి ప్రభుత్వం 1/70 యాక్టు, ఏజెన్సీ చట్టాలు పాలకులు తమ ఓట్లకు అనుకూలంగా ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండానే కాగితాలపై ఈ చట్టాలు ప్రవేశ పెట్టడం జరిగిందని ఆరోపణలు ఉన్నాయి.1969 సం,, వరకు ఇల్లందు నియోజకవర్గంలో బయ్యారం,గార్ల ఉమ్మడి వరంగల్ పార్లమెంట్ పరిధిలో ఉండేది.ములుగు,నర్సంపేట కూడా వరంగల్ పార్లమెంట్ పరిధిలో ఉండేవి, భద్రాచలం , పినపాక నియోజక వర్గాలు ఉమ్మడి ఖమ్మం పార్లమెంట్ పరిధిలో ఉండేవి.నేతలు అప్పటి ప్రభుత్వం ఓటు బ్యాంకు రాజకీయాలు కోసం నియోజక వర్గం పున:విభజన లో పేరిట ఒక నియోజకవర్గం లో మండలాలు రెండు మూడు జిల్లాల పరిధిలో కి జొప్పించారు.అదే విదంగా అసెంబ్లీ నియోజకవర్గం లో మండలాలు ఓకే ప్రాంతంలో ఉండవలసి ఉండగా రెండు నుండి మూడు జిల్లాల పరిదీ లలో కి గజీ–బిజి గందరగోళంగా ప్రవేశ పెట్టడం జరిగింది.ప్రజా అనుమతి లేకుండా నేతలు ఇష్టా రాజ్యంగా వ్యవహరించినట్లు ఆరోపణలు ఉన్నాయి.దీనితో పరిపాలన పరంగా ఎన్నికల్లో గెలుపొందిన నేతలు అనేక ఇబ్బందుల పడుతున్నారు. గతంలో




ఏజెన్సీ పరిదిలో లేని మైదాన ప్రాంతాల మండలాలను ఏజెన్సీ నియోజకవర్గాలలో బలవంతంగా కలుపబడి నట్లు ఆరోపణలు ఉన్నాయి.దీనితో గిరిజన చట్టాలతో 54 సం,,లుగా ఈ ప్రాంతంలో నివసించే గిరిజనేతరుల రిజర్వేషన్ చట్టాలతో అనేక ఇబ్బందుల పడుతున్నట్లు ఆరోపణలు బలంగా ఉన్నాయి.

### రిజర్వేషన్ రగడలో గెలిచేది ఎవరు.?ఓడేది ఎవరు.??

నేతలు రిజర్వేషన్ కుల ,మత ప్రాతిపదికన కాకుండా జనాభా ప్రాతిపదికన,గతంలో ఏ ప్రాంతం నుంచి ఏ ప్రాంతానికి కలుపబడినాయి అనే అంశాలు 17వ పార్లమెంటు ఎన్నికల ప్రచారం లో ఏజెన్సీ ప్రాంత నియోజకవర్గంలలో ని ప్రజలలో చర్చనీయాంశం గా మారాయి.ఈ విషయాలు కాంగ్రెస్ పార్టీ కి గిరిజనేతరులు ఓటు బ్యాంకు కు గండి పడే అవకాశాలు ఉన్నాయి.ఏజెన్సీ ఏరియాలో ఎస్టి రిజర్వుడు స్థానాలుగా ఎంపికైన ఆ స్థానం లో పోటీచేసే ఎస్టి అభ్యర్థులు ప్రధాన పార్టీ బిజెపి పార్టీ రిజర్వేషన్ తీసివేస్తుందన్న ప్రచారం.కాంగ్రెస్ ప్రతి పక్షం ప్రచారం ఊపందుకోవడంతో ఆ పార్టీ వైపు గిరిజనేతరుల ఓటు బ్యాంకు దగ్గర అయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయి.ఏజేన్సీ చట్టాలు తొలగించాలని గిరిజనేతరులు అత్యున్నత న్యాయస్థానం ముందు అనేక కేసులు పెండింగ్ లో ఉండటం గమనార్హం...

### ఏజేన్సీలో గిరిజనేతరుల ఓటు బ్యాంకు ఎవరి చెంతకు..!

ఏది ఏమైనా ఈనెల 13న జరిగే ఎన్నికల లో గిరిజనేతరుల ఓటు బ్యాంకు ప్రధాన పార్టీ అభ్యర్థుల గెలుపు,ఓటములు ఆధారపడి ఉంది.వచ్చే జూన్ 4న మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఎవరు గెలుపొందుతారో వేచి చూడాలి మరీ...

# పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధం: రిటర్నింగ్ అధికారి కలెక్టర్ పి ప్రావిణ్య

**వరంగల్ ప్రతినిధి, మే 11 (పిసిడబ్ల్యూ న్యూస్):** స్వేచ్ఛాయుత ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ జరిగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాల పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తో కలసి పాత్రికేయుల సమావేశం నిర్వహించిన వరంగల్ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య పేర్కొన్నారు.శనివారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నందు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తో కలసి నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో వరంగల్ పార్లమెంట్ పరిధిలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికల పోలింగ్ నిర్వహణపై తీసుకుంటున్న చర్యలు, ఓటర్స్ వివరాలు, పోలింగ్ స్టేషన్స్ లొకేషన్స్, ఓటర్ గుర్తింపు కార్డులు, పంపిణీ, ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్స్ పంపిణీ, సమస్యాత్మక పోలింగ్ స్టేషన్స్, కమిషనింగ్ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వివరాలు, పి ఓ, ఓ పి ఓ, వివరాలు, ఫిర్యాదులు, ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్, హోమ్ వోటింగ్ నిర్వహణ,సర్వీస్ ఓటర్స్, వీడియో కెమెరా వెబ్ కాస్టింగ్, సిసి టీవీ, డిస్ట్రిబ్యూటింగ్ రిసెప్షన్, కౌంటింగ్ సెంటర్స్, పోలింగ్ నిర్వహణ ప్రదేశాలకు 144 సెక్షన్ అమలు తదితర అంశాల పూర్తి సమాచారాన్ని రిటర్నింగ్ అధికారి ప్రావీణ్య వివరించారు. శనివారం సాయంత్రం 5 గంటలకు నుండి ఎన్నికల ప్రచారం ముగిసిందని తెలిపారు. ఇక ఎలాంటి ప్రచారానికి తావులేదని స్పష్టం చేశారు. రాజకీయ పార్టీలు ఎటువంటి సమావేశాలు నిర్వహించరాదని అన్నారు. 'స్థానికేతరులు పార్లమెంట్ నియోజకవర్గాలను వదిలి వెళ్లాలని, సోషల్ మీడియాలోనూ ప్రచారం నిషిద్ధం. టీవీలు, రేడియోలు, కేబుల్ నెట్‌వర్క్‌ల్లో ప్రచారం నిషిద్ధం. అనుమతి పొందిన ప్రకటనలకు ప్రింట్ మీడియాలో అవకాశం ఉందని, ప్రచారానికి సంబంధించి ఎలాంటి ప్రదర్శనలు చేయరాదని, పోలింగ్ ముగిసిన అరగంట తర్వాత వరకు ఎగ్జిట్ పోల్స్ నిషేధం. ఓటరు స్లిప్పుల్లో పార్టీల గుర్తులు, అభ్యర్థుల పేర్లు ఉండకూడదన్నారు. పోలింగ్ స్టేషన్లలో మొబైల్ అనుమతి లేదని




కలెక్టర్ వెల్లడించారుఎన్నికల పోలింగ్ లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట భద్రత చర్యలు చేపట్టామని అన్నారు.వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలోని స్టేషన్ ఘన్పూర్, పాలకుర్తి, వరంగల్ పశ్చిమ, పరకాల, వరంగల్ తూర్పు, వర్ధన్నపేట పేట అసంబ్లీ సెగ్మెంట్లలో ఈ నెల 13న ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు, భూపాలపల్లి అసంబ్లీ సెగ్మెంట్లో ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగుతుందన్నారు.ఓటు హక్కు అనేది భారత రాజ్యాంగం కల్పించిన హక్కు అని, ప్రతి ఒక్కరు తన ఓటు హక్కును నిర్భయంగా వినియోగించి ప్రజాస్వామ్య బలోపేతానికి సహకరించాలని, ప్రజలు నిర్భయంగా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని చెప్పారు.పోలింగ్ శాతాన్ని పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామని. 18 ఏళ్లు దాటిన వారు ఓటు హక్కు పొందాలని, దానిని వినియోగించుకోవాలని సూచిస్తూ జిల్లావ్యాప్తంగా అవగాహన సదస్సులు నిర్వహించామన్నారు. దివ్యాంగులు, వృద్ధులు, మహిళల కోసం పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశామని, దినికితోడుగా ప్రతి అసంబ్లీ సెగ్మెంట్లో దివ్యంగ, మహిళ, మోడల్ పోలింగ్ కేంద్రాలకు ఏర్పాటు చేశామని తెలిపారు. ఇప్పటికే హోం ఓటింగ్ ప్రక్రియను కూడా పూర్తి చేశారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన జరగకుండా వచ్చే 48 గంటలు ఎఫ్ఎస్ టి , ఎస్ ఎస్ టి బృందాలతో అనునిత్యం పర్యవేక్షించడం తో పాటు ప్రతి మండలానికి ఒక క్విక్ రెస్పాన్స్ టీం లను నియమించడం జరిగిందన్నారు.ఓటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్స్ పంపిణీ చేయుటలో భాగంగా ఇప్పటివరకు 98.29% ఓటర్స్ కు అందించామన్నారు.ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటరు తన ఓటు హక్కును నిర్భయంగా వినియోగించడం కొరకు కావలసిన 12 గుర్తింపు కార్డులు గురించి తెలియజేశారు.ఈ నెల 13 జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో విధులు నిర్వహించే సిబ్బంది ఈ నెల 12న సాయంత్రానికే వారికి కేటాయించిన కేంద్రాలకు చేరుకునేలా ఏర్పాట్లు చేశామని అన్నారు. 2126 మంది పీవోలు, 2126 మంది ఏపీవోలు, 4342 మంది ఓపీవోలకు ఇప్పటికే శిక్షణ పూర్తి చేసుకొని సిద్ధంగా ఉన్నారని తెలిపారు. సిపి అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూలి సార్వత్రిక ఎన్నికలు నిష్పాక్షికంగా జరిగేందుకు పోలీసు, కేంద్ర బలగాలు ద్వారా పటిష్ట బందోబస్తు చేస్తున్నట్లు,ఎలక్షన్ కమిషన్ వారి నియమ నిబంధనలు మార్గదర్శకాలకు అనుగుణంగా పోలీస్ సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 8 కోట్ల 99 లక్షల 65 వేల 889 విలువ గల నగదు, బంగారం, మద్యం స్వాధీనం చేసుకున్నామని అన్నారు. వచ్చే 48 గంటలు గట్టి నిఘా ఉంచుతున్నట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో, స్ట్రాంగ్ రూం కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను చేస్తామని చెప్పారు. ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో వెబ్ కాస్టింగ్ నిర్వహిస్తారని చెప్పారు. పోలింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాలలో నిరంతరం సీసీ కెమెరాల నిఘా, ప్రత్యేక సాయుధ బలగాల పహారా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.పోలింగ్ ప్రక్రియ ముగిసిన అనంతరం కట్టుదిట్టమైన భద్రతతో ఈవీఎంలను స్ట్రాంగ్ రూంలకు చేర్చి భద్రపరచడం తదితర అంశాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, విమర్శలకు తావు లేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పటిష్ట ప్రణాళికతో బందోబస్త్ ఏర్పాట్లు చేయనున్నట్లు వివరించారు.ఈ సమావేశంలో డి ఆర్ ఓ శ్రీనివాస్, డిపిఆర్ ఓ ఆయుబ్ అలీ, ఎన్నికల పర్యవేక్షకులు విశ్వ నారాయణ,ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకే దళిత క్రైస్తవుల దండోరా మద్దతు

**- డాక్టర్ పెరుమాండ్ల రామ కృష్ణ**

**హనుమకొండ ప్రతినిధి, మే 11 (పీసీడబ్ల్యూ న్యూస్):** అన్ని వర్గాల అభ్యున్నతికి పాటుపడే కాంగ్రెస్ పార్టీ కే దళిత క్రైస్తవుల దండోరా మద్దతు ఉంటుందని జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ పేరుమాల రామకృష్ణ అన్నారు. హనుమకొండ ప్రెస్ క్లబ్ లో పాల్గొన్న ముఖ్య అతిథిగా హాజరైన దళిత క్రైస్తవ దండోరా, జాతీయ కో–ఆర్డినేటర్ ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్, హనుమకొండ జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ పేరుమాండ్ల రామకృష్ణ సెంట్రల్ పాల్ ఆనంద్ బోడ డిన్న గారు ప్రెస్ క్లబ్ సమావేశమయ్యారు ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ.. బిజెపి మాదిగ క్రైస్తవుల మీద ఈ ఎలక్షన్ల ముందు చూపిస్తున్న ప్రేమ ఎందుకోసమని ఎందుకు కపట ప్రేమలు దాదాపు గత పది సంవత్సరాలుగా చూపించని ప్రేమ ఈ ఎలక్షన్ల ముందు ఈ మూడు నెలల ముందు నుంచి ఎలలేని ప్రేమ చూపిస్తూ దళితులకూ దగ్గర అవ్వాలని ఎందుకు చూస్తున్నారు మందకృష్ణ మాదిగ ని సూటిగా ప్రశ్నిస్తున్న బిజెపి పార్టీ మిమ్మల్ని మభ్యపెట్టిందా మీరు ఒక ఎంపీ కాదు ఒక ఎమ్మెల్యే కాదు ఒక అధికార ప్రతినిధి కూడా కాదు వరంగల్ అభివృద్ధి చేయడం బాధ్యత నేను తీసుకుంటాను అని చెప్పటం భావ్యం కాదని దళిత క్రైస్తవుల గురించి మీరు మాట్లాడుతుంటే, వరంగల్ ప్రజలు మిమ్మల్ని నమ్మే పరిస్థితి లేదని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను వరంగల్ లో బిజెపి అభ్యర్థి ఆరూరి రమేష్ కి ఓటు ఎందుకయ్యాలో చెప్పండి మందకృష్ణ మాదిగ వర్ధన్నపేట నియోజకవర్గంలో భూములు కబ్జా పెట్టినందుకు పేద ప్రజలను పీడించి వారి దగ్గర భూములు లాక్కున్నందుకా రైతులను కొట్టించి భయభ్రాంతులకు గురి చేసినందుకు ఓటు వేయాలా చెప్పండి వరంగల్లో రమేష్ కి ఓటేస్తే ప్రజలారా వర్ధన్నపేట నియోజకవర్గం లోని రింగ్ రోడ్డు చుట్టూ ఉన్న భూములు రైతులని భయభ్రాంతులకు గురిచేసి భూములక్కున్నాడు వర్ధన్నపేట నియోజకవర్గంలో రమేష్ కున్న పేరు భూ బకాసురుడు అనే నామకరణ కూడా వర్ధన్నపేట నియోజకవర్గం చేశారు ఇలాంటి వ్యక్తిని గెలిపిస్తే వరంగల్ లో నిరుపేదలు రైతులు వ్యవసాయం చేసుకోవడానికి నిరుపేదలు ఉండడానికి స్థలాలు లేకుండా చేసి వరంగల్ మొత్తాన్ని అమ్మి వరంగల్ భూ బకాసురుడు అవుతాడు ఆలోచన చేయండి బిజెపి పార్టీ మతాలను కులాలను రెచ్చగొడుతూ ఈనాడు భారత రాజ్యాంగాన్ని మారుస్తా అంటుంది రిజర్వేషన్లు తీసేస్తా అంటుంది ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలు రిజర్వేషన్లు ఎత్తేస్తా అంటూ అందరూ సమానమే అంటూ ఈ ఎలక్షన్ల ముందు ప్రచారం చేయడం బిజెపి పార్టీ తగదని రామకృష్ణ చెప్పుకొచ్చారు




కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య చేయి గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి కానీ విని ఎరుగని రీతిలో మెజారిటీ తీసుకురావాలని వరంగల్ ప్రజలను కోరుకుంటూ కాంగ్రెస్ పార్టీ అధినేత గౌరవ రాహుల్ గాంధీ గారిని ప్రధానమంత్రి చేసే దిశగా ప్రతి ఒక్క నాయకుడు కార్యకర్త అడుగులు వేయాలని మన ప్రియతమ నాయకుడు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ మొత్తం 17 స్థానాలకు 15 స్థానాలు గెలిపించుకునే దిశగా తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కష్టపడాలని ప్రచారానికి సమయం మనకు లేదు ఇదే ప్రచారానికి ఈ రోజు ఆఖరి రోజు అని పిలుపునిచ్చారు.

# ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్‌కి అనూహ్య స్పందన : కరీంనగర్ అభ్యర్థి వినోద్‌కుమార్

కరీంనగర్, **మే 11 (పీసీడబ్ల్యూ న్యూస్):** రెండు నెలల పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్‌కి అనూహస్య స్పందన వచ్చిందని.. గ్రామీణ ప్రాంతాల్లో మళ్లీ గులాబీ జెండా పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. ఎమ్మెల్యే గంగుల కమలాకర్‌తో కలిసి శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, ఏడు నియోజకవర్గాల్లో జోరుగా ప్రచారం చేయడం జరిగిందన్నారు. ఈ సారి కరీంనగర్ ప్రజలు తనను ఎంపీగా ఆశీర్వదించబోతున్నారన్నారు. కాంగ్రెస్ ఐదునెలల పాలనలో గ్రామీణ వ్యవస్థ విధ్వంసమైందని.. ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. తెలంగాణలో సాగునీటి సమస్య, కరెంటు కోతలు, మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలడం మొదలైందన్నారు. కాంగ్రెస్ మార్పు తెస్తామని చెప్పి.. కాంగ్రెస్ పార్టీ నట్టేట ముంచిందన్నారు.పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కరెంటు మోటర్, ఒక్క ట్రాన్స్‌ఫార్మర్ కూడా కాలిపోలేదని.. దాంతో తెలంగాణవ్యాప్తంగా ప్రజల్లో మళ్లీ కేసీఆర్ రావాలనే ఆకాంక్ష మొదైలందన్నారు. మళ్లీ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే కారు.. కేసీఆర్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. తెలంగాణలో మెజార్టీ స్థానాల్లో జూన్ 4న గులాబీ జెండానే మళ్లీ ఎగురుతుందని.. ఎంపీగా తాను భారీ మెజారిటీతో గెలుస్తానని వినోద్ ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనలో కరీంనగర్ కేబుల్ వంతెనపై లైట్లు వెలగని పరిస్థితి ఉందన్నారు. మానేరు రివర్ ఫ్రంట్‌ని పట్టించుకోకుండా కాలికి వదిలేశారని.. ప్రజలకు అభివృద్ధి కావాలో.. విధ్వంసం కావాలో తేల్చుకోవాలన్నారు. ఉమ్మడి రాజధాని హైదరాబాద్‌కి జూన్ 2తో సమయం అయిపోతుందనిఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో టీడీపీ కూటమి గెలిస్తే చంద్రబాబునాయుడు రేవంత్ రెడ్డి కలిసి హైదరాబాద్‌ని ఉమ్మడి రాజధానిగా కుట్రలు చేసి ఆగం చేస్తారన్నారు.కరీంనగర్ బీజేపీ ఎంపీ బండి సంజయ్ ఐదేళ్లలో ఒక్క అభివృద్ధి పని కూడా చేయలేదని.. కరీంనగర్‌లో అభివృద్ధి చేయలేక, అభ్యర్థి ఫొటో లేకుండా మోదీ ఫొటో పెట్టి బండి సంజయ్ ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. బొమ్మ లేకుండా దేశంలో ఎక్కడా ప్రచారం చూడలేదని.. మోదీ ప్రధానిగా ఉన్న పదేళ్ల కాలంలో తెలంగాణ హక్కుల కోసం కరీంనగర్ అభివృద్ధి కోసం మోదీతో పాటు కేంద్రమంత్రుల దగ్గరికి చాలాసార్లు వెళ్లినట్లు వినోద్ కుమార్ గుర్తు చేశారు. ఎంపీగా గెలిచిన బండి సంజయ్ పార్టీ సమావేశాల్లో మాత్రమే మోదీని కలిశారని ఏ నాడు కూడా ఆలయాలకు.. అభివృద్ధి పనుల కోసం నిధులు అడగలేదన్నారు. ప్రజా సమస్యలను గాలికొదిలి.. పార్టీ మీటింగ్‌లకే బండి పరిమితమయ్యారన్నారు.ఎప్పుడూ మతం, ధర్మం అని మాట్లాడే బండి సంజయ్ ఎన్నడూ తన పని సక్రమంగా నిర్వర్తించలేద.. బండికి మత విద్వేషాలు తప్ప అభివృద్ధి చేయడం, ప్రజలను గౌరవించడం తెలియదని అన్నారు. మోదీ ఖమ్మంలోని ఏడు మండలాలను ఆంధ్రాలో కలిపాడని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని, హైదరాబాద్‌ని కాపాడుకోవాలంటే కరీంనగర్‌లో ఎంపీగా ప్రజలు ఆశీర్వదించి తనను పార్లమెంట్‌కి పంపాలని అన్నారు. కేంద్రంలో ఏ ప్రభుత్వం ఉన్నా నిధులు తెచ్చి.. అభివృద్ధి చేసి చూపిస్తానని వెల్లడించారు. వేములవాడకు ఎన్నికల ప్రచారానికి వచ్చిన మోదీ రాజన్న ఆలయానికి నిధులు కేటాయించపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. రాజన్న ఆలయానికి నిధులు కేటాయించడానికి హామీ ఇవ్వడానికి.. ఎన్నికల కోడ్‌కు ఏం సంబంధమని ప్రశ్నించారు. బండి సంజయ్ ఇంకెన్ని రోజులు ప్రజలను మభ్యపెడతారన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బండికి ఓటమి తప్పదని ప్రజలు అభివృద్ధికి ఓటు వేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు.



## ఎలెక్షన్ కమీషన్ గైడ్ లెన్స్ అందరూ పాటించాలి

**- లేనిచో క్రిమినల్ కేసు ఎస్ఐ సందీప్**

**కోటగిరి, ఏప్రిల్ 11(పీసిడబ్ల్యూ న్యూస్):**కోటగిరి మండల నాయకులకు, ప్రజలకు ముఖ్యంగా యువకులకు తెలియచేయునది ఏమనగా 13న పార్లమెంట్ ఎన్నికలు ఉన్నందున ఎలక్షన్ కమిషన్ గైడ్ లైన్స్ ప్రకారము సీపీ నిజామాబాద్ ఆదేశాలు జారీ చేశారు. దీని ప్రకారం ఈ క్రింది నియమాలు అమలులో ఉంటాయి.1) తేదీ 11.05.2024 సాయంత్రం 6 గంటల నుండి 14.05.2024 ఉదయం 6 వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుంది.2) సెక్షన్ 144 అమలు లో ఉన్నందున 5 గురు అంత కంటే ఎక్కువగా వ్యక్తులు గుమిగూడి ఉండరాదు.3) పోలింగ్ డే 13.05.2024 నాడు ఎట్టి పరిస్థితుల్లోనూ ఏ పార్టీకి చెందిన వారైనా కూడా 200మీటర్ల లైన్ బయట కానీ, ఇంకా ఎక్కడ కూడా టెంట్లు వేయరాదు, ఓన్లీ ఒక టేబుల్ 2 చేర్లు మాత్రమే వేసుకోవచ్చు, గొడుగులు వేసుకోవచ్చు. పార్టీ గుర్తులు, పార్టీ కండువాలు, పార్టీ టోపీలు ధరించి ఉండరాదు.4) బాన్సువాడ నియోజక వర్గం కాకుండా ఇతర నియోజకవర్గాలకి చెందిన వ్యక్తులు కోటగిరి మండలం లో ఉండడం నిషేధం ఫంక్షన్ హాల్స్ లో, కమ్యూనిటీ హాళ్లలో, గెస్ట్ హౌస్‌లలో ఇతర నియోజకవర్గ ప్రజలని ఉంచరాదు.5) వైన్ షాప్స్ మరియు కల్లు దుకాణాలు మూసి వేయాలి.6) పోలింగ్ స్టేషన్(పోలింగ్ బూత్) నుండి 200 మీటర్స్ దూరం లోపల గల ఇండ్లలో ఆ ఇంటి వారు తప్ప ఇతరులు ఉండరాదు.7) పోలింగ్ డే 13.05.2024 నాడు పోలింగ్ స్టేషన్(పోలింగ్ బూత్) లోనికి మొబైల్ ఫోన్లు, వాటర్ బాటిల్ లకి అనుమతి లేదు.8) ఎట్టి పరిస్థితుల్లో ఓటు వేసే వారు మొబైల్ ఫోన్ ని తీసుకొని రాకూడదు.9) టెంట్ హౌస్ ఓనర్లు ఎవరు కూడా ఏ రాజకీయ పార్టీల వారికీ కూడా పోల్ డే రోజున పోలింగ్ బూతుల బయట వేయడానికి టెంట్లు ఇవ్వకూడదు.ఈ నిబంధనలు ఎవరైనా అతిక్రమించినచో చట్ట ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయబడతాయని ఎస్ఐ సందీప్ తెలియజేశారు.

## తెలంగాణలో మరో నాలుగురోజులు వర్షాలే..! ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసిన ఐఎండీ

**హైదరాబాద్,మే 11(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో రాగల నాలుగు రోజుల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదయ్యే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఈ నెల 12న ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో వర్షం కురుస్తుందని పేర్కొంది.గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని చెప్పింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరిక జారీ చేసింది. కొత్తగూడెం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయన్న వాతావరణ శాఖ ఈ మేరకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లో అక్కడక్క ఈదుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చెప్పింది. 14న ఆదిలాబాద్, ఆసిఫాబాద్, భూపాలపల్లి, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, వనపర్తి జిల్లాల్లో అక్కడక్కడ ఈదురుగాలులతో వర్షాలు పడుతాయని చెప్పింది.14న ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, కొత్తగూడెం, వరంగల్, హన్మకొండ, వికారాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాలు.. 15న నిజామాబాద్, జగిత్యాల, నల్గొండ, సూర్యాపేట, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ వానలు పడే సూచనలున్నాయని వివరించింది.

